హైదరాబాద్ వార్త

# కోటి ఆశల చేయూత

- ప్రభుత్వ ప్రకటన కోసం ఎదురుచూపు
- రూ.4వేలకు పెన్షన్ పెరుగుతుందన్న చర్చ
- గ్రేటర్‌లో 6.33లక్షల మంది లబ్ధిదారులు
- పెండింగ్, కొత్త దరఖాస్తుదారులకు ఆశలు



హైదరాబాద్, డిసెంబరు 20,ప్రభాతవార్త: కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలపై దృష్టిసారించి ఇప్పటికే రెండింటి శ్రీకారం చుట్టింది. రేషన్ కార్డులుసైతం ఇస్తామని ప్రకటించింది దీంతో మరోగ్యారెంటీ "చేయూత"పై ఆశలు చిగురిస్తున్నాయి. గ్యారంటీ అమలైతే.. పేద కుటుంబాల బృద్దులు, వితంతులు, దివ్యాంగులు, చేనేత,కల్లుగీత, ఒంటరి మహిళల తదితర సామాజిక పెన్షనర్ల నగదు పెరగనుంది. దీంతో ఆయా వర్గాలవారు ప్రభుత్వ ప్రకటన కోసం ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం నెలవారీగా రూ.2016 పెన్షన్ అందుతుండటంగా..ఈమొత్తం రూ.4వేలకు చేరనుంది. ఎన్నికల ముందు బిఆర్ఎస్ ప్రభుత్వం దివ్యాంగులకు మాత్రం రూ.4016కు పెంచింది. అయితే కొత్త సర్కార్‌కూడా మరింత పెంచే ఆశాలు లేకపోలేదన్న చర్చ సాగుతుంది. గ్రేటర్ పరిధిలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో మొత్తం మీద 6,33,209 మంది పెన్షన్ దారులు ఉన్నారు. వీరిలో దివ్యాంగులు 81,114 మంది ఉండగా.. మిగిలిన వృద్దాప్య ,వితంతు, ఒంటరి మహిళలు, చేనేత, కల్లుగీత, బిడి వర్కర్స్, హెచ్ఐవీ ఫైలేరియా తదితర పెన్షన్‌దారులు 5,52,095 మందికి పైగా ఉన్నారు. మరోవైపు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారు మరో రెండులక్షల మంది వరకు ఉండవచ్చని అంచనా. దరఖాస్తులపై క్షేత్రస్థాయి విచారణ జరిగి సెర్ఫ్‌నకు ప్రతిపాదనలు వెళ్ళినా మంజూరు మాత్రం పెండింగ్‌లోనే ఉండిపోయింది. దరఖాస్తు చేసుకోని వారు మరోలక్ష మంది వరకు ఉన్నట్లు తెలుస్తుంది.

**నాలుగేళ్లుగా ఎదురుచూపులు..** గత ప్రభుత్వంలో నాలుగేళ్లుగా కొత్త పెన్షన్ల మంజూరు ఊసే లేకుండా పోయింది. రెండేళ్ల క్రితం వయస్సు సడలింపు 57 ఏళ్లకు పైబడి వారి నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించినప్పటికీ ..అందులో 40శాతం మాత్రమే మంజూరు లభించగా మిగతా తిరస్కరణకు గురయ్యారు. 65ఏళ్లు దాటిన వృద్దాప్య,వివంతు, వికలాంగులు, ఒంటరి మహిళలు, కల్లుగీత, బీడీ తదితర ఫించన్ల కోసం ఆఫ్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్నప్పటికీ ఆమోద ముద్ర పడకపోవడం గమనార్హం. అలాగే వృద్ధాప్య పించన్‌దారు మృతి చెందితే అతని భార్య ఫించన్ మంజూరు ప్రక్రియ కూడా పెండింగ్‌లోనే మగ్గుతోంది. మరణ ధ్రువీకరణ పత్రం తీసుకుని దరఖాస్తుదారులు కలెక్టరేట్, తహసీల్దార్ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్న ఫలితం లేకుండా పోతుంది. అధికారులు సైతం ఫించన్లు ఎప్పుడు మంజూరవుతాయో స్పష్టత ఇవ్వకపోవడంతో పేద కుటుంబాలకు ఆర్థిక కష్టాలు తప్పడం లేదు. కొత్త ప్రభుత్వంలో అయినా తమ సమస్య పరిష్కరామవుతుందని కోటి ఆశలతో వారు ఎదురుచూస్తున్నారు.

## కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే సస్పెండ్ చేస్తారా?

**ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ డి.సుధాకర్**

సైఫాబాద్, డిసెంబరు 20 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం చేసిన వైఫల్యాలను ప్రశ్నిస్తే రెండు రోజుల్లో 141 మంది ప్రతిపక్ష పార్లమెంట్ సభ్యులను సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ డి.సుధాకర్ మండి పడ్డారు. పార్లమెంట్ భద్రత ఉల్లంఘనలపై ప్రతిపక్ష ఎంపిలు నిలదీస్తే వారిని సస్పెండ్ చేసి అధికార బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యంపై ప్రత్యక్ష దాడి చేసి అరాచకం సృషి ంచిందని బుధవారం నాడిక్కడ విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆరోపించారు. పార్లమెంట్ లోపల, భయట అలజడి సృష్టించిన దోషులకు ప్రవేశ పాసులపై సంతకం చేసిన బిజెపి ఎంపి ప్రతాప్‌సింహా పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయకుండా నిరసన తెలిపిన ప్రతిపక్ష ఎంపిలను సస్పెండ్ చేయడం దుర్మార్గమన్నారు. మొదట చొరబాటు దారులు పార్లమెంట్‌పై దాడి చేశారని, ఆ తర్వాత మోదీ ప్రభుత్వం పార్లమెంట్ ప్రజాస్వామ్యంపై దాడి చేసిందని అగ్రహం వ్యక్తం చేశారు.

## వచ్చే యేడాది ఫిబ్రవరి 2న గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశ పరీక్ష

నార్సింగి, డిసెంబర్ 20 ప్రభాతవార్త : 2024-25 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో 5.వ,తరగతిలో చేరే విద్యార్థులకు 11.ఫిబ్రవరి 2024.న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నామని నార్సింగి గురుకుల పాఠశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ శారద వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే ఈ పరీక్ష రాసేందుకు అర్హులని, సంబంధిత స్టడీ సర్టిఫికెట్లు తీసుకు రావాల్సి ఉంటుందన్నారు. ఉదయం 11.గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి ఉన్న వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గురుకుల పాఠశాలల్లో ఆంగ్ల మాద్యమంలో నాణ్యమైన విద్యను అందించడం జరగుతుందని, ఈ సదవకాశంను నిరుపేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని శారత తెలిపారు.

## నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి నైపుణ్య శిక్షణ

**రాంకీ ఫౌండేషన్, పరావస్తున క్రియేటివ్ ఫౌండేషన్ ప్రతినిధులు**

ముషీరాబాద్, డిసెంబర్ 20, ప్రభాతవార్త: నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ నియామకాలకు కావల్సిన నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు ఉచిత శిక్షణ అందిస్తున్నామని రాంకీ ఫౌండేషన్ ఛైర్మన్ ముచ్చ రాంరెడ్డి, పరావస్తున క్రియేటివ్ ఫౌండేషన్ ప్రతినిధులు గద్దె భాస్కర్, సందీప్‌లు తెలిపారు. బుధవారం వారు ఒక ప్రకటన విడుదల చేస్తూ కేంద్ర సాయుధ బలగాల్లో ఉద్యోగాల భర్తీకి కావల్సిన శిక్షణ అర్హులైన నిరుద్యోగులకు ఉచితంగా అందించనున్నామని వెల్లడించారు. స్టాఫ్ సెలక్షన్ కమీషన్ చే 81 వేల ఉద్యోగాల భర్తీ చేసే అవకాశం ఉందన్నారు. బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్, సీఆర్‌పీఎఫ్, ఐటిబీటీలతో పాటు ఆర్‌పీఎఫ్ వంటి ఉద్యోగా కోసం శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. ఆసక్తి, అర్హత ఉన్న అభ్యర్థులు ఈనెల 21 వ తేదీలోగా తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 23న హైదరాబాద్, గుంటూరులో అర్హత పరీక్ష నిర్వహించి, అభ్యర్థులను ఎంపిక చేయటం జరుగుతుందని తెలిపారు.

## కంచె లేని విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌తో ప్రమాదాలు



హైకోర్టు రహదారిలో ఉన్న పోస్టాఫీస్ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె లేని దృశ్యం

చార్మినార్, డిసెంబరు 20 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీ హైకోర్టు రహదారిలో ఉన్న పోస్టాఫీస్ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ కంచె లేక పోవటంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. నిత్యం ఈ రహదారి వెంబడి వేలాది మంది ప్రజలు ప్రయాణం చేస్తుంటారు.ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ కంచెను ఏర్పాటు చేయాలని పలు మార్లు సంబంధిత అధికారులకు మొరపెట్టుకున్నప్పటికి ఎటువంటి ఫలితం లేకపోయిందని స్థానిక ప్రజలు తమ విచారాన్ని వ్యక్తం చేశారు.హైకోర్టు రహదారి మీదుగా నడిచి వెళుతున్న పాదచారులు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ప్రక్క నుంచి వెళ్లాలంటెనే సందేహిస్తున్నారు. వర్షాకాలంలో ఎప్పుడు ఏమి జరుగుతుందోనని స్థానికులు భయాందోళనకు గురివుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి హైకోర్టు రహదారిలో ఉన్న పోస్టాఫీస్ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ కంచెను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## విద్యుత్ వినియోగదారుల సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించండి

**ఆర్ఆర్ సౌత్ జోన్ సిజిఎం ఆనంద్**



సమావేశంలో పాల్గొన్న ఆర్ఆర్ సౌత్ జోన్ సిజిఎం ఆనంద్,ఎస్ఇ

మైలార్‌దేవ్‌పల్లి, డిసెంబరు 20 ప్రభాతవార్త : విద్యుత్ వినియోగదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆర్ఆర్ సౌత్ జోన్ సిజిఎం ఆనంద్ సంబంధిత విద్యుత్ అధికారులను ఆదేశించారు.టిఎస్ఎస్‌పిడిసిఎల్ కొత్త సిజిఎం ముషాఫర్ అలీ ఆదేశాలు మేరకు ఆయన బుధవారం రాజేంద్రనగర్ ఎస్ఈ ఎల్ గోపయ్య, రాజే ంద్రనగర్ డిఇ,పి.రత్నాకర్‌రావు,ఎడిఇ సత్యనారాయణలతో కలిసి రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ప్రేమావతిపేట్‌లో వినియోగదారుల వద్దకు వెళ్లి విద్యుత్‌కు సంబంధించిన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్ఆర్ సౌత్ సిజిఎం ఆనంద్ మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులు ఇబ్బందులు పడకుండ క్షేత్ర స్థాయిలో విద్యుత్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యటించి సాధ్యమైనంతవరకు త్వరగా పరిష్కరించాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ఇరవై నాలుగు గంటలు విద్యుత్‌ను అందించాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నదని అధికారులు ప్రభుత్వ లక్ష్యాన్ని ప్రజల ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారుఈ కార్యక్రమంలో అసిస్టెంట్ అకౌంట్స్ అధికారి గోపీ నాగమణి,ఎఇ శ్రీనివాస్, హరినాధచారి, జూనియర్ అకౌంట్స్ అధికారులు రవీందర్,శ్రీహరి,నీటూరి వెంకటకృష్ణతో పాటు పలువురు పాల్గొన్నారు.

## అక్రమ కేసులన్నీ తెలంగాణ ప్రభుత్వం ఎత్తివేయాలి

**పౌరహక్కుల సంఘం 50 వసంతాల సభలో పలువురు వక్తలు**



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కేంద్ర సమాచార పూర్వ కమీషనర్ డాక్టర్ మాడభూషి శ్రీధర్, ప్రొఫెసర్ హరగోపాల్ తదితరులు

ముషీరాబాద్, డిసెంబర్ 20, ప్రభాతవార్త: తెలంగాణ వ్యాప్తంగా అక్రమంగా పెట్టిన ఉపా కేసులన్నీ ఎత్తివేయాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. బుధవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో పౌర హక్కుల సంఘం 50 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంలో కరపత్రాల ఆవిష్కరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర సమాచార పూర్వ కమీషనర్ డాక్టర్ మాడభూషి శ్రీధర్, ప్రొఫెసర్ హరగోపాల్, రకుల్ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, నారాయణరావు తదితరులు కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి తెలంగాణ వ్యాప్తంగా ఉపాకేసులు ఎక్కువ అయ్యాయని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అక్రమకేసులన్నీ ఎత్తివేస్తామని ప్రకటించారు కాబట్టి 2014 తర్వాత ప్రభుత్వం నమోదు చేసిన కేసులన్నీ ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం కల్పించిన ప్రాధమిక హక్కులతో పాటు ప్రధానమైన జీవించే హక్కును కూడా రాజ్యం అణచివేస్తున్న నేపథ్యంలో పౌరహక్కుల సంఘం అర్ధశతాబ్ధి అడుగుజాడల్లో హక్కుల ఉద్యమాలను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని అన్నారు.

## సారస్వత పరిషత్తు పరిణతవాణి పదో సంపుటి ఆవిష్కరణ



నాంపల్లి, డిసెంబరు 20 ప్రభాతవార్త : తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రచురిస్తున్న పరిణతవాణి ప్రసంగాల పుస్త కాల పరంపరలో పదవ సంపుటిని పరిషత్తులో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి ప్రధాన కార్యదర్శి డా. జె.చెన్నయ్య, కోశాధికారి మంత్రి రామారావు, డా. సి.వసుంధరరెడ్డి, ఆచార్య ఎస్వీరామారావు తదితరులతో కలిసి ఆవిష్కరించి ప్రసంగిస్తూ పరిషత్తు అధ్యక్షుడుగా డా. సినారె ఉండగా 1993లో పరిణతవాణి ప్రారంభమై తెలుగునాట అత్యంత ప్రసిద్ధులైన కవిపండితులు తమ జీవితాన్ని, సాహిత్యాన్ని ఆవిష్కరిస్తూ ప్రసంగించేందుకు అరుదైన అవకాశం కల్పించబడిందన్నారు. ప్రముఖ కవులు రచయితలు డా. జి.అమృతలత, డా. సుద్దాల అశోక్‌తేజ, డా. వేటూరి ఆనందమూర్తి, ఆచార్య తంగెడ కిషన్‌రావు, ఆచార్య మసనచెన్నప్ప, డా. సంగనభట్ల నరసయ్య, డా. ఓలేటి పార్వతీశం, డా. నలిమెల భాస్కర్, డా. కూరెళ్ల విఠలాచార్య, విఆర్.విద్యార్థి, డా. నాళేశ్వరం శంకరం, ఆచార్య ఎస్వీ సత్యనారాయణ, విహారిల పరిణతవాణి ప్రసంగాలున్నాయని శివారెడ్డి వివరించారు.

## ఆసుపత్రి వద్ద ఆల్పహారం పంపిణీ



అఫ్జల్‌గంజ్,డిసెంబర్ 20ప్రభాతవార్త: నిరుపేదలను ఆదుకునేందుకు ప్రతి ఒకరు ముందు రావాలని పిఎస్‌కె కన్వీనర్ ప్రేమ్‌కిషోర్ సుంకరి పిలుపు నిచ్చారు.వివిధ జిల్లాల నుంచి వైద్యం కోసం వచ్చే రోగి సహాయకులకు పలు ఆసుపత్రుల వద్ద ఉదయం వేళ్ల ఆల్పహారం అందచేశారు.

# రోడ్డుపై బైఠాయించిన నిజాం కళాశాల విద్యార్థినులు



రాస్తారోకో చేస్తున్న విద్యార్థినీలను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

సైఫాబాద్, డిసెంబరు 20 ప్రభాతవార్త: నిజాం కళాశాలలో పిజి మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థినీలకు సైఫాబాద్‌లోని హాస్టలో అరకొర వసతులు కల్పించడం, సక్రమంగా భోజనం, టిఫెన్స్ పెట్టకపోవడంతో అగ్రహంతో బుధవారం కళాశాల ప్రిన్సిపల్ కార్యాలయం ఎదుట, బషీర్‌బాగ్ రోడ్డుపైన బైఠాయించి రాస్తారాకో చేపట్టారు. దీంతో ఒక గంట సేపు ట్రాఫిక్‌కు తీవ్రంగా అంతరాయం ఏర్పడింది. పోలీసులు ఆనేక మంది విద్యార్థినీలను బలవంతంగా అదుపులోకి తీసుకున్నారు. దీంతో విద్యార్థులు పెద్ద ఎత్తున నినాదాలు చేయడంతో పోలీసులు రెచ్చిపోయి విద్యార్థినీలను రోడ్డు మీద ఈడ్చుకుంటూ పోలీస్ వాహనాల్లోకి గుంజి ఎత్తి పడేశారు. అంతకు ముందు విద్యార్థినీలు ప్రిన్సిపల్ కార్యాలయం ఎదుట గంటన్నర సేపు ఆందోళన నిర్వహించారు. ప్రిన్సిపల్ పట్టించుకోకపోవడంతో విద్యార్థినీలు రోడ్డు ఎక్కి రాస్తారాకో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థినీలు మాట్లాడుతూ సైఫాబాద్ హాస్టల్‌లోని రెండు రూంల్లో 70 మంది ఉంటున్నారని, కనీస మౌలిక వసతులు లేవని, మంచి నీరు సరఫరా సక్రమంగా లేదని, బాత్‌రూంలు దారుణంగా ఉన్నాయని, వంట సిబ్బంది లేక టిఫెన్స్, భోజనం తామే చేసుకుని కళాశాలకు వస్తున్నా మని వాపోయారు. ఉదయం చేసుకున్న టిఫెన్స్‌నే మధ్యాహ్నం లంచ్‌కు, రాత్రి భోజనానికి వాడుకోవల్సి వస్తున్నదని కన్నీటి పర్యంతమైనారు. ఈ విషయాలపై గత 20 రోజులుగా ప్రిన్సిపల్‌లకు విజ్ఞప్తి చేసి నా పట్టించుకోలేదని ఆరోపించారు. అనంతరం పోలీసు అధికా రులు విద్యార్థినీలు, ప్రిన్సిపల్‌తో సమావేశాన్ని ఏర్పాటు చేసి విద్యార్థినీలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కారించేందుకు ప్రిన్సిపల్ హామీ ఇచ్చారు.

# 2బిహెచ్‌కెలో లబ్దిదారులకు ఫ్లాట్లు కేటాయించాలి

**అలాట్ మెంట్ కాక ఆందోళన చెందుతున్న అర్హులు**





మారేడ్‌పల్లిలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు

కంటోన్మెంట్, డిసెంబర్ 20 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గంలోని వెస్ట్ మారేడ్‌పల్లిలో నివాసం ఉంటున్న లబ్ధిదారులకు ప్రభుత్వం డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించి సంవత్సరాలు గడుస్తున్నా అర్హులైన లబ్దిదారులకు ఫ్లాట్లు కెటాయించకపోవడంతో అద్దెలు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. డబుల్‌బెడ్ రూమ్ ఇండ్ల ఫ్లాట్ల కెటాయింపుల్లో అనేక అవకతవకలు జరిగాయని, స్థానికేతరులకు అవకాశం కల్పిస్తామని కొందరు రాజకీయ నాయకులు డబ్బులు వసూల్ చేసినట్లు ఫిర్యాదు రావడంతో ఫ్లాట్ల కెటాయింపుల్లో జాప్యం జరిగింది. 540 మందికి డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించేందుకు ప్రతిపాధనలు సిద్ధం చేయగా 474 ఫ్లాట్లు నిర్మించారు. 254 మందికి మాత్రమే ఫ్లాట్ల అలాట్ మెంట్ జరిగింది. సెకండ్ లిస్ట్‌లో 148 మంది స్థానిక లబ్ధిదారులకు ఫ్లాట్లు అలాట్ చేయకపోవడంతో అద్దెలు చెల్లించలేక ఆవేదన వ్యక్తం చేశారు. మొదటి లిస్టులో ఎస్.అంజయ్యు, వెంకట్ (చిట్టి బాబు),సక్కుబాయి, సునీతలకు కూడా మొదటి విడతలో అలాట్ మెంట్ జరగలేదు. 2వ లిస్ట్‌లో లబ్ధిదారులుగా ఉన్న సురవీ శ్యాంసుందర్ రెడ్డి, ఉమా శంకర్, మోహన్ సింగ్‌లతో పాటు మరో 145 మందికి 2బిహెచ్‌కె ఫ్లాట్ల అలాట్‌మెంట్ జరగకపోవడంతో 7 సంవత్సరాల నుంచి అద్దె ఉంటున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా నూతన కాంగ్రెస్ ప్రభుత్వం, రెవెన్యూ ఉన్నతాధికారులు కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత, మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపికలు ప్రత్యేక చొరవ తీసుకొని అరు ్హలైన లబ్ధిదారులకు ఫ్లాట్ల కెటాయిపు జరపాలని స్థానిక లబ్దిదారులకు విజ్ఞప్తి చేశారు.

## 23నుంచి ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు



బేగంబజార్, డిసెంబర్ 20 ప్రభాతవార్త: జియాగూడలోని చారిత్రాత్మకమైన రంగనాథ స్వామి దేవస్థానంలో వైకుంఠ ముక్కోటి ఏకాదశి ఉత్సవాలను ఈనెల 23వ తేదిన నుంచి 27వ తేది వరకు కొనసాగుతాయని కార్పొరేటర్లు గొట్టి శంకర్‌యాదవ్, బోయిని దర్శన్, ఆలయ ట్రస్టీ ఎస్.టి.చారి, నిర్వాహకులు శేషాచార్యులు తెలిపారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తరపున ఆలయం వద్ద బారికేడ్లను క్యూలైన్లను,నిరంతర విద్యుత్ సరఫరాను, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాల్సిన భాద్యత ఎంతైనా ఉందన్నారు. 23వ తేదిన తెల్లవారు జామున మూల విరాటు, అభిషేకం, అలంకరణ,తోమాల సేవ,తిరుప్పావై సేవా కాలము, బాలభోగ నివేదనము, మంగళాశాసనము ప్రత్యేక పూజలు చేయనున్నట్లు వివరించారు. ఉదయం 7గంటలకు భక్తులకు స్వామి దర్శనాన్ని ఉత్త ద్వారంలో ప్రతిష్టించి భక్తులకు పంపిచడం జరుగుతుందన్నారు.

# టిటిడి శ్రీవారి ఆలయంలో 23న వైకుంఠ ఏకాదశి, 24న వైకుంఠ ద్వాదశి

**భక్తులకు అన్ని ఏర్పాట్లు : డిఈవో**



సమావేశంలో మాట్లాడుతున్న రమేష్‌బాబు

సైఫాబాద్, డిసెంబరు 20 ప్రభాతవార్త: హిమాయత్ నగర్‌లోని బాలాజీ భవన్‌లోగల టిటిడి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 23వ తేదీన వైకుంఠ ఏకాదశి, 24న వైకుంఠ ద్వాదశి పర్వదినాలను పురస్కరించుకుని శ్రీవారికి ప్రత్యేక పూజలు, భక్తులకు ప్రత్యేక దర్శనాలు నిర్వహిస్తున్నామని టిటిడి డిప్యూటి ఈవో రమేష్‌బాబు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 23వ తేదీ వైకుంఠ ఏకాదశి పర ్వదినం సందర్బంగా వేకువ ఝామున 1 గంటకు నుంచి 3 గంటల వరకు శ్రీవారికి ధనుర్మాస కైంకర్యాలు, తొమాల, కొలువు, పంచాగ శ్రవణం ఏకాంతంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. శ్రీవారి సర్వదర్శనం భక్తులకు తెల్లవారు ఝామున 3.30 గంటల నుంచి ప్రారంభమవుతుందన్నారు. విఐపిలకు కూడ ప్రత్యేకంగా దర్శనం కల్పిస్తామన్నారు. సాయంత్రం 6 గంటల నుంచి 6.45 వరకు శ్రీవారికి నైవేద్య విరామ సమయం ఉంటుందని, తిరిగి సాయంత్రం 6.45కు భక్తులకు శ్రీవారి దర్శనం లభిస్తుందన్నారు. ఆదే విధంగా 24వ తేదీన కూడా భక్తులు శ్రీవారి దర్శనం కల్పిస్తామన్నారు. ఈ పర్వదినాలను పురస్కరించుకుని భక్తులు ఏలాంటి అసౌకర్యం కలగకుండ అన్ని ఏర్పాట్లు చేస్తునా ్నమని ఆయన వివరించారు. ఆదే విధంగా జూబ్లీహిల్స్ లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో కూడా వైకుంఠ ఏకాదశి, వైకుంఠ ద్వాదశి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, 23న ఆర్జిత కళ్యాణోత్సవం సేవను రద్దు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్బంగా భక్తులకు తీర్ధప్రసాదాల వితరణ జరుగుతుందని చెప్పారు. అలాగే టిటిడి ముద్రించిన నూతన సంవత్సరం క్యాలేండర్లు, డైరీలు విక్రయిం జరుగుతుందని, తిరుపతి నుంచి ప్రత్యేకంగా తెచ్చిన శ్రీవారి లడ్డు ప్రసాదాల విక్రయం కొనసాగుతుందన్నారు. ఈ సమావేశంలో ఎల్ఎసి ప్రతినిధులు రాజశేఖర్‌రెడ్డి, హరికిషన్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈజీ మనీ కోసం బైక్ దొంగతనాలు

**ముగ్గురిని అరెస్టు చేసిన పేట్‌బషీరాబాద్ పోలీసులు**



నిందితుల నుండి స్వాధీనం చేసుకున్న బైకులు

పేట్‌బషీరాబాద్, డిసెంబర్ 20, ప్రభాత వార్త : బైక్ దొంగతనాలు చేసి వాటిని అమ్మగా వచ్చిన సొమ్ముతో జల్సాలు చేయడం ఈజీగా ఉందని దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను పేట్ బషీరాబాద్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మేడ్చల్ డిసిపి వభరేష్ మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా, మనోహరబాద్‌కి చెందిన మహేష్ (23), అమీర్ (29), రాజు (27) బాల్య స్నేహితులు. ఈజీ మనీకి అలవాటు పడి దొంగతనాలే ప్రవృత్తిగా చేసుకుని పేట్ బషీరాబాద్, జీడిమెట్ల, ఆల్వాల్, మేడ్చల్, జిన్నారం, శంకరంపేట్ పోలీస్ స్టేషన్‌లలో బైక్ దొంగతనాలకు పాల్పడుతూ బుధవారం తెల్లవారు జామున పేట్ బషీరాబాద పోలీసులకు చిక్కారు ఈ దుండగులు. వీరిపై ఇప్పటికే 16కేసులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వారినుండి 17 బైకులను సీజ్ చేసి నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేట్ బసీరాబాద్ పోలీసులు, మేడ్చల్ డిసిపి శభరేష్ తెలిపారు. వారి వద్ద నుండి స్వాధీనం చేసుకున్న బైక్‌ల విలువ 8,5లక్షలు ఉన్నట్లు మీడియాకు తెలిపారు. నిందితులు దొంగలించి మార్కెట్‌లో అమ్మిన బైక్‌లను కూడా స్వాధీనం చేసుకుంటామని, దొంగతనాలకు గురైన బైక్‌లను కొన్నవారిపై కూడా కేసులు పెడతామని డిసిపి శభరేష్ అన్నారు.

## తొలగించిన 26 కులాలను బిసి జాబితాలో చేర్చుతాం

సైఫాబాద్, డిసెంబరు 20 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం బిసి జాబితా నుంచి తొలగించిన 26 కులాలను అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం తిరిగి బిసి జాబితాలో చేర్చాలని తెలంగాణ రాష్ట్ర తొలగించిన 26 బిసి కులాల పోరాట సమితి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు బుధవారం ఉదయం పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఆళ్ల రామకృష్ణ న్యూఢిల్లీలో సిఎం ఎ.రేవంత్‌రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ 1952లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడకముందు నుంచే తెలంగాణలో నివసిస్తూ ఈ 26 కులాలు బిసి జాబితాలో ఉన్నాయని, 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డాక బిఆర్ఎస్ ప్రభుత్వం ఏకపక్షంగా ఈ 26 కులాలను బిసి జాబితా నుంచి తొలగించడం జరిగిందని సిఎంకు వివరించారు. గత 9 సంవత్సరాల నుంచి ఆ 26 కులాలకు చెందిన బిసిలు విద్యా, ఉద్యోగ, ప్రభుత్వ సంక్షేమ రంగాలలో తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ 26 కులాలను బిసి జాబితాలో చేర్చుతామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొనడం జరిగిందని ఆయన సిఎంకు గుర్తు చేశారు. ఈ విషయంపై స్పందించిన సిఎం మాట్లాడుతూ తొలగించిన 26 కులాలను బిసి జాబితాలో చేర్చే విషయానికి కట్టుబడి ఉన్నామన్నారు. సిఎంను కలిసిన వారిలో సమితి నేతలు పరశురామ్, చతుర్భుజ్, అప్పువీరన్న, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి : ఎమ్మెల్యే తలసాని



ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్న బిఆర్ఎస్ శ్రేణులు

కంటోన్మెంట్, డిసెంబర్ 20 ప్రభాతవార్త: సనత్ నగర్ నియోజకవర్గం ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సనత్‌నగర్ ఎమ్మెల్యేగా 3వ సారి బారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా అభినందనల వెల్లువ కొనసాగుతునే ఉంది. బుధవారం ఎసనత్ నగర్ డివిజన్‌లోని మోడల్ కాలనీ అల్లా ఉద్దీన్ కోఠి,రాజరాజేశ్వర నగర్ పరిసర ప్రాంతాల కాలనీలకు చెందిన ప్రజలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను తన నివాసంలో కలిసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ శేషుకుమారి, బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, శశిధర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, బాల్ రాజ్ గౌడ్, ప్రభాకర్, పుష్పలత, మల్లు ప్రసాద్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కథకు సజీవత్వాన్ని ఇచ్చేది సినిమాటోగ్రాఫరే

**తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ**

రవీంద్రభారతి, డిసెంబరు 20 ప్రభాతవార్త : నిజ జీవితాలకు దగ్గరగా గీసే వెండితెర కాన్వాసు చిత్రాలే సినిమాలని, దర్శకుని మనసులో గూడుకట్టుకున్న కథకు సజీవత్వాన్ని ఇచ్చేది సినిమాటోగ్రాఫరేనని, సినిమా నిర్మాణంలో సినిమాటోగ్రఫీ పాత్ర వెలకట్టలేనిదని, సమాజ చిత్రాన్ని ప్రతిబింబజేస్తూ ప్రేక్షకుడిని చైతన్యపరిచి నడిపించే విషయంలో సినిమాటోగ్రఫీ టెక్నీషియన్ల బాధ్యత ఎంతో మహత్తరమైందని, సన్నివేశాన్ని ఆకర్షణీయం, కళాత్మకం, నైపుణ్యభరితంగా తీర్చిదిద్దేది సినిమాటోగ్రఫీ అని ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్ వెన్షన్ ప్రోగ్రాం ఫిల్మ్ సినిమాటోగ్రఫీ అన్న అంశంపై అవగాహన, ఇంటరాక్షన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ అన్నారు. ఒక సినిమా కళాత్మకంగా రూపొందించడంలో కెమెరామెన్ పాత్ర ఎంతో విశిష్టమైందని, యువదర్శకులు, నటీనటులు, టెక్నీషియన్లు కలిస్తేనే చక్కని ఫీచర్‌ఫిల్మ్ నిర్మితమవుతుందని ఆయన అన్నారు. అనంతరం విశిష్ట అతిథులు దర్శకురాలు పూజా కొల్లూరు, డిఓపి శ్రీకాంత్, రాజేంద్ర కొండా, నారోజ్, రాహుల్ తదితరులు సినిమాటోగ్రఫీ గురించి సవివరంగా ప్రసంగించారు. చివరిగా మామిడి హరికృష్ణ పూజాను ఘనంగా సత్కరించారు.

## అన్నం పరమాత్మ స్వరూపం.. అన్ని దానాలకన్నా మిన్న



పేదలకు అన్నదానం చేస్తున్న రంజిత్, అనురాగ్, రవి, విజయ్, గౌతం

నాంపల్లి, డిసెంబరు 20 ప్రభాతవార్త : ప్రముఖ సాంస్కృతిక, కళా, సామాజిక సేవాసంస్థ ఆర్.కె.కళా సాంస్కృతిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంస్థ వార్షికోత్సవం, వ్యవస్థాపక అధ్యక్షుడు డా. రంజిత్‌కుమార్ కుమార్తె వర్ణిక జన్మదినాన్ని పురస్కరించుకొని నిరుపేదలకు ముఖ్యంగా ఆస్పత్రుల వద్ద కనీసం తినదానికి కూడా లేక ఆకలితో, అష్టకష్టాలు పడుతున్న వారికి మానవసేవే మాధవసేవగా భావిస్తూ అన్నం పరమాత్మ స్వరూపం, అన్ని దానాల్లో అన్నదానం మిన్న నినాదంతో సుమారు 400మందికి కడుపునిండా భోజనం వడ్డించి ఆకలితీర్చి వారి ఆశీస్సులు, శుభాభినందనలు పొంది ఆనందించారు. ఈ కార్యక్రమానికి హీరో అనురాగ్‌శర్మ, కళాకారులు ఆనందభారతి, జబర్దస్త్ రవి, మధు, బుల్లితెర ఆర్టిస్టు విజయ్, విజయచిత్ర ఎడిటర్ విజయ్, మేకప్ కుమార్, ఫిల్మ్‌ఛాంబర్ కార్యదర్శి రిత్విక్, సంగీత డైరెక్టర్ గౌతం, డైరెక్టర్ రమేష్ తదితర సినీ బుల్లితెర ఆర్టిస్టులు పాల్గొని అన్నదాన వడ్డింపులకు తమవంతు సహకారం అందించారు.

## కాంగ్రెస్ నేతకు సముచిత స్థానం కల్పించాలి

**తెలంగాణ రాష్ట్ర గంగపుత్రం సంఘం**



సమావేశంలో పాల్గొన్న గంగపుత్ర సంఘం నేతలు

సికింద్రాబాద్, డిసెంబర్ 20 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో గంగపుత్రులు, ముఖ్యంగా గంగపుత్ర మహిళలు రాజకీయంగా ఎంతో వెనుకబడి ఉన్నారని, వారికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సాహాన్ని అందించాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్రం గంగపుత్ర సంఘం అధ్యక్షుడు దేశబోయిన రఘు తెలిపారు. బుదవారం తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర సంఘం ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగపుత్ర మహిళ ఎంఎ,ఎల్ఎల్ఎం, బీఎడ్, అడ్వకేట్, కామారెడ్డి జిల్లా బిడ్డ అయిన పాక జ్ఞానేశ్వరి రవి ప్రసాద్‌కు కాగ్రెస్ ప్రభుత్వం సముచిత స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉద్యమంలో ఎంతో చురుకైన పాత్రను పోషించి రాజకీయంగా ఇతర పార్టీలలో ఎన్ని అవకాశాలు వచ్చినా కాగ్రెస్ పార్టీలో జ్ఞానేశ్వరి నిజాయితీగా వ్యవహరించాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి షబ్బీర్ అలీ ఆశీర్వాదంతో కామారెడ్డి జిల్లాలో మున్సిపల్ కౌన్సిలర్‌గా కాంగ్రెస్ తరపున ఎన్నికయ్యారని తెలిపారు. కామరెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలిగా, టీపీసీసీ మహిళా ప్రధానకార్యాదర్శిగా పదవులంకరించారని పేర్కొన్నారు.

## విద్యతోపాటు సాంస్కృతిక విజ్ఞానాన్ని పెంపొందించాలి

**శివరాత్రి యాదగిరి**



విద్యార్థుల వైజ్ఞానిక నమూనాలను పరిశీలిస్తున్న మసూద్ తదితరులు

కుత్బుల్లాపూర్, డిసెంబరు 20 ప్రభాతవార్త : విద్యతో పాటు విజ్ఞానాన్ని బాల్యాదశ నుండే విద్యార్థుల్లో వైజ్ఞానిక పరిశోధనలపై ప్రత్యేక ఆసక్తి నెలకొనేలా ప్రోత్సహించాలని తెలంగాణ రాష్ట్ర రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ మేడ్చెల్ జిల్లా అధ్యక్షులు శివరాత్రి యాదగిరి పిలుపునిచ్చారు. బుధవారం కైసర్ నగర్‌లోని సహస్ర స్మార్ట్‌హైస్కూల్‌లో నిర్వహించిన సైన్స్ ఆండ్ మాథ్స్ ఎగ్జిబిషన్‌ను పాఠశాల కరస్పాండెంట్ జి.ఎస్.రాజు, జిహెచ్ఎంసి వార్డు సభ్యులు మసూద్, ప్రిన్సిపాల్ రజనీ కుమారి, ట్రెస్మా కోశాధికారి శ్రీనివాసచారిలతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు మసూద్, నాయకులు అజయ్‌గుప్తా, తౌసిఫ్‌ఖ్వాద్రి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు సైన్స్, మాథ్స్ ఎగ్జిబిషన్ ప్రాధాన్యతను విద్యార్థులు వివరించారు.

## కాలభైరవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 20, ప్రభాతవార్త: కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ డివిజన్‌లో గల శ్రీ శివ పంచాయాతన సహిత శ్రీ కాలభైరవ స్వామివారి 22వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీగా బండి రమేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలభైరవుని పూజిస్తే అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్‌రెడ్డి, ఫతేనగర్ డివిజన్ కాంటెస్టెడ్ కార్పోరేటర్ కుక్కలరాజు ముదిరాజ్, మేడ్చల్ జిల్లా ఎస్‌సి డిపార్ట్‌మెంట్ వైస్‌చైర్మన్ మధు మోహన్, ఏబ్లాక్ ఎస్‌సి డిపార్ట్‌మెంట్ ప్రెసిడెంట్ బందీగా బాలనర్సింహా, మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషెర్మన్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్, బాలానగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసన్న, జనరల్ సెక్రటరీ మహేందర్, వైస్‌ప్రెసిడెంట్ మాదరి శ్రీనివాస్, బాలరాజు, ఆలయ కమిటీ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



మారేడ్‌పల్లి సుబ్రమణ్య స్వామి పల్లకి సేవలో ధర్మకర్తలు,భక్తులు, కార్పోరేటర్ కొంతం దీపిక తదితరులు

## మారేడ్‌పల్లిలో ఘనంగా పల్లకి వేడుకలు

కంటోన్మెంట్, డిసెంబర్ 20 ప్రభాతవార్త: సికింద్రాబాద్ వెస్ట్ మారేడ్‌పల్లిలో ప్రసిద్ధిగాంచిన శ్రీ సుబ్రమణ్య స్వామి షష్టి మహోత్సవాన్ని పురస్కరించుకొని మగళవారం రాత్రి మారేడ్‌పల్లిలో నిర్వహించిన ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక, ఆలయ చైర్మన్ సి.సంతోష్ యాదవ్, ఆలయ ఈఓ అరుణ కుమారి, ధర్మకర్తలు చొల్లేటి రమేశ్, వేణుచారి, గుజ నాగేందర్ యాదవ్, నర్సింహ్మా, భాస్కర్, బిఆర్ఎస్ నేత రాంమోహన్‌లు పల్లకి సేవ ఊరేగింపులో పాల్గొన్నారు.

### సోనియా గాంధీని కలిసిన మాజీ మంత్రి సర్వే

కంటోన్మెంట్,డిసెంబర్ 20 ప్రభాతవార్త: ఏఐసిసి అధినేత్రి ఎసోనియా గాంధీని బుధవారం కేంద్ర మాజీ మంత్రి ఎసర్వే సత్య నారాయణ మర్యాదపూర్వంగా కలిసి అభినందనలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర పరిస్థితులపై ఎసర్వేతో చర్చించారు.

## ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

**ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు**



వార్షికోత్సవ వేడుకల్లో విద్యార్థుల నృత్య ప్రదర్శన

హైదరాబాద్,డిసెంబరు 20,ప్రభాతవార్త: మంథన్ ఇంటర్నేషనల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం తెల్లాపూర్‌లోని నిర్వహించిన ఈవేడుల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని సందడి చేశారు. జూనియర్ కేజీనుంచి మూడోగ్రేడ్‌వరకు "ప్రతిబింబ్ "పేరుతోనూ, నాలుగో గ్రేడ్ నుంచి పన్నెండో గ్రేడ్ వరకు "రంగమథన్ "పేరుతోనూ వేడులకు జరిగాయి. సంవత్సరం అంతా తరగతి గదిలో జరిగే విషయాలను ప్రతిబింబ్‌లో తెలిజేయగా.. సంగీతం ,నృత్యం, రంగస్థలం, క్రీడలు కళలకు సంబంధించిన వాటిని రంగ మంథన్‌లో ప్రదర్శించారు. ఈసందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ సుర్జిత్ సింగ్ మాట్లాడుతూ నాలుగురోజులపాటు నిర్వహిస్తున్న ఈవేడుకలో 1850మంది విద్యార్థులు తమ టాలెంట్‌ను ప్రదర్శించారని తెలిపారు. విద్యార్థుల ప్రతిభ ప్రతి ప్రదర్శనలో స్పష్టంగా కనిపించిందన్నారు. ఇదిపాఠశాల తాలూకా శక్తివంతమైన, చైతన్యవంతమైన స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని ఈప్రదర్శనలు అద్వితీయ ప్రతిభను ప్రదర్శించమే కాకుండా ..విద్యార్థుల సామూహిక శక్తిని సూచిస్తున్నాయని పేర్కొన్నారు.

## దేవిబాగ్‌లో ఉచిత వైద్య శిబిరం

చార్మినార్, డిసెంబరు 20 ప్రభాతవార్త : హరిఓం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదీన హరి ఓం పాలిక్లినిక్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు గౌరీశంకర్ సోనీ తెలిపారు.గురువారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటలు వరకు జరగనున్న వైద్య శిబిరంలో వైద్యులు పలు రకాల వ్యాధులకు వైద్య పరీక్షలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నారని,ఈ అవకాశాన్ని పాతబస్తీ ప్రజలు అన్ని విధాల సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## చార్మినార్ నియోజకవర్గం అభివృద్ధి కోసం కృషి

**ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీ**



కార్యక్రమంలో పాల్గొన్న చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫీకర్ అలీ,చార్మినార్ డిఇ లింగయ్య గౌడ్

చార్మినార్, డిసెంబరు 20 ప్రభాతవార్త : చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గం అభివృద్ధి కోసం అన్ని విధాల కృషి చేస్తానని చార్మినార్ నియోజకవర్గం ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీ అన్నారు. చార్మినార్ విద్యుత్ శాఖ అధికారుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ నియోజకవర్గం అభివృద్ధి కోసం తన శాయ శక్తుల పాటు పడతానని తెలిపారు.చార్మినార్ డిఇ టి.లింగయ్య గౌడ్,కార్పొరేటర్ సోహెల్ ఖాద్రి,చార్మినార్ ఎడిఇ విజయ్‌కుమార్ కులకర్ణి,చార్మినార్ సిబిడి ఎడిఇ మహ్మద్ అఫ్జల్,ఎఇ మహ్మద్ అక్బర్ పాల్గొన్నారు.

## బాలాజీ వెంకటేశ్వర స్వామి పల్లకి సేవ



అల్వాల్, డిసెంబరు 20 ప్రభాతవార్త: దేవుని అల్వాల్ శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతు న్నాయి. ఉత్సవాలులో బాగంగా బుధవారం స్వామి వారి పల్లకి సేవ జరిగింది. ఆలయం నుంచి మండపం వరకు ఊరేగింపు సాగింది. హవనము, హోమాలు తదితర క్రతువులను పండితులు చేపట్టారు. ఈ నెల 26వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు సాగుతాయి.

## కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గం ఇంచార్జీగా బండి రమేష్



బండి రమేష్‌ను అభినందిస్తున్న పార్టీ శ్రేణులు

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 20, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గం ఇంచార్జీగా బండి రమేష్ నియమితులైన సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గంకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు బుధవారం మియాపూర్‌లోని తన పార్టీ కార్యాలయంలో బండి రమేష్‌ను కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేసిన నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి కార్యకర్త కృషి చేయడం వల్లే నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. అదే స్థాయిలో రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు అందే విధంగా చూసే బాధ్యత కూడా ప్రతి కార్యకర్త, నాయకులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొప్పిశెట్టి దినేష్, గంటా శ్రీనివాస్, రేష్మ, నలినికాంత్, రాజేష్, కర్రమ్మ, స్వరూప, వాజిత్‌పాషా, నహీం, మహమ్మద్‌కాజా, రామ్‌మోహన్‌రావు, నాగేశ్వరరావు, యాదగిరి, చంద్ర, భాస్కర్, భరత్, పనికుమార్, మధు, రమేస్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కెపిహెచ్‌బి కాలనీ డివిజన్ బిజెపి అధ్యక్షులు గంధం రాజుపై సస్పెన్షన్ వేటు

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 20, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కెపిహెచ్‌బి కాలనీ డివిజన్ బిజెపి అధ్యక్షులుగా ఉన్న గంధం రాజుపై సస్పెన్షన్ వేటు పడింది. గతంలో కెపిహెచ్‌బి కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకునిగా కొనసాగి కార్పోరేటర్‌గా పోటీ చేసిన గంధం రాజు ఆ పార్టీని వీడి బిజెపిలో చేరారు. అయితే గత కొంతకాలంగా భారతీయ జనతా పార్టీలో కొనసాగుతున్న గంధం రాజు, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన జనసేన అభ్యర్థి మూమ్మారెడ్డి ప్రేమ కుమార్ విజయం కోసం పనిచేశారు. కాగా బిజెపి నుండి సస్పెండ్ అయిన గంధం రాజు కొన్ని గంటల వ్యవధిలోనే కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్‌ను కలవడం చర్చనీయాంశంగా మారింది. ఇటీవల కూకట్‌పల్లి నియోజకవర్గంలోని గోపాల్ నగర్ ప్రాంతంలో నాలుగు చోట్ల నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను సక్రమం చేసుకునేందుకే కాంగ్రెస్ పార్టీలో గంధం రాజు కల్వనున్నారని ఆ పార్టీ వర్గాలు అనుమానం వ్యక్తం చేస్తున్నాయి. గతంలో ప్రజా సేవకే అంకితమైన నాయకులు ఎక్కువ సంఖ్యలో కనిపించే వారిని నేటి తరం నాయకులు రంగులు మార్చే ఊసరవెల్లిలా ఎప్పటికప్పుడు పార్టీలు మారుతూ ప్రజల విశ్వాసాన్ని చూడగొనలేకపోతున్నారని పలువురు భావిస్తున్నారు.

## 24న విశ్వేశ్వరయ్య భవన్‌లో 'ముదిరాజ్‌ల మేథోమథన సదస్సు'

**తెలంగాణ ముదిరాజ్ మహాసభ కన్వీనర్ గుండ్లపల్లి శ్రీనివాస్**



సదస్సుపోస్టర్ ఆవిష్కరిస్తున్న శ్రీనుముదిరాజ్, అల్లుడు జగన్

హైదరాబాద్, డిసెంబరు 20 ప్రభాతవార్త: ఈనెల 24న ఖైరతాబాద్‌లోని మోక్షగుండం విశేవ్వరయ్య భవన్‌లో పార్టీలు, సంఘాలకు అతీతంగా జరిపే ముదిరాజ్ మోథోమదన సదస్సున విజయంతం చేయాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ గుండ్లపల్లి శ్రీను ముదిరాజ్ పిలుపునిచ్చారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావవేశంలో మాట్లాడుతూ ఈసదస్సులో కాంగ్రెస్ పార్టీలో గెలిచిన వాకాటి శ్రీహరి ముదిరాజ్, ఎన్నికలోన్ల పోటీ చేసిన ముదిరాజ్ అభ్యర్థులకు ఘన సన్మానం చేయనున్నట్లు తెలిపారు. అలాగే కాంగ్రెస్‌లో గెలిచిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి మంత్రివర్గంలో చోటు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం ఏర్పడ్డాక రెండుసార్లు ప్రభుత్వంలో ముదిరాజ్‌లకు స్థానం కల్పింరాని ఈప్రభుత్వం సైతం ముదిరాజ్‌లకు అవకాశం ఇవ్వాలన్నారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ బిఆర్ఎస్ పార్టీకి మద్దతు ప్రకటించినప్పటికీ ముదిరాజ్‌లకు ఒక్కటికెట్ కూడా కేటాయించకపోవడంతో కాంగ్రెస్ పార్టీ టికెట్లు కేటాయించడం, బిసిడి నుంచి బిసిఏలోకి మారుస్తామని చెపనపడంతో ముదిరాజ్‌లు కాంగ్రెస్‌కు ఓట్లేసి గెలిపించారన్నారు. కావున కాంగ్రెస్‌లో క్రియాశీలకంగా పనిచేసిన ముదిరాజ్ నాయకులకు నామినేటెడ్ పోస్టుల్లో ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సదస్సు కోకన్వీనర్ అల్లుగు జగన్ ముదిరాజ్, నారాయణపేట్ జిల్లా సహకార సంఘం అధ్యక్షులు కోళ్ల వెంకటేష్ ముదిరాజ్, యువజన నాయకులు ఉప్పరవేణి రంజిత్ ముదిరాజ్, నిషాంత్ ముదిరాజ్, సాంబరాజ్, వినోద్ పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యను వెంటనే పరిష్కరించాలి

**నార్సింగి చైర్ పర్సన్ రేఖ యాదగిరి**



గౌలిదొడ్డి వివేకానందనగర్ కాలనీలో విద్యుత్ సమస్యను సంబంధిత అధికారులకు చూపిస్తున్న నార్సింగి చైర్ పర్సన్ రేఖ యాదగిరి

నార్సింగి, డిసెంబర్ 20 ప్రభాతవార్త : నార్సింగి మున్సిపల్ పరిధిలోని గౌలిదొడ్డి వివేకానందనగర్ కాలనీలో విద్యుత్ సమస్యను వెంటనే పరిష్కరించాలని చైర్ పర్సన్ దారుగుపల్లి రేఖ యాదగిరి పేర్కొన్నారు. బుధవారం విద్యుత్ శాఖ డిఇ శివశంకర్, ఏడీ అంబేద్కర్, ఏఈ సందీప్‌రెడ్డిలతో కలిసి చైర్ పర్సన్ రేఖ యాదగి కాలనీ అంతా తిరిగారు. స్థానిక ప్రజలతో మాట్లాడి విద్యుత్ సమస్యలను అధికారులకు కళ్లకు కట్టినట్లు చూపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అవసరమైన చోట కొత్త స్థంభాలు వేయించాలని, నూతన ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలని, మూడు వైర్లను లాగాలని అధికారులకు సూచించారు. వివేకానందనగర్ కాలనీలో అన్ని మౌళిక వసతులు కల్పించామని, కరెంటు సమస్య కొంత ఇబ్బందికరంగా మారిందని, దీన్ని కూడా పరిష్కరించి ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. తాగునీరు, భూగర్భ డ్రైనేజి, సీసీ రోడ్లు, స్మశాన వాటిక, పార్కులు, కమ్యూనిటీ భవనాలు నిర్మించామని త్వరలోనే కరెంటు సమస్యను కూడా పరిష్కరిస్తామని తెలిపారు. అధికారులైనా, ప్రజా ప్రతినిధులమైనా ప్రజల ఇబ్బందులను దూరం చేసేందుకే పని చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు సంతోష్, తిరుపతయ్య, కొండల్‌రెడ్డి, బసంత్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఒయూ జువాలజీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ సదస్సు



సీసీఎంబీ డైరెక్టర్ డా. వినయ్‌కుమార్ నందికూరిని సన్మానిస్తున్న జువాలజీ విభాగం ప్రొఫెసర్లు

తార్నాక, డిసెంబర్ 20 ప్రభాతవార్త: సైన్స్ విధ్యార్థులు ఎప్పటికప్పుడు నూతన విధానాలను అలవర్చుకోవాలని సీసీఎంబీ డైరెక్టర్ డా. వినయ్ కుమార్ నందికూరి సూచించారు. ఉస్మానియా యూనివర్సిటీ జువాలజీ విభాగం శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా సైన్స్ కాలేజ్‌లో రీసెంట్ ట్రెండ్స్ ఇన్ జువాలజీ...ఇన్నోవేషన్స్ చాలెంజెస్ అండ్ ఆపార్చునిటీస్ అనే అంశంపై మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు బుధవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సీసీఎంబీ డైరెక్టర్ వినయ్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీనోమిక్స్ రంగంలో విస్తృత అవకాశాలు ఉన్నాయన్నారు. టీబీ వ్యాదిలో డ్రగ్ రెసిస్టెన్స్ పై తన పరిశోధనా అనుభవాన్ని విద్యార్థులకు వివరించారు. రోగుల్లో యాంటిబయోటిక్స్ నిరోధకతకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. దీనిపై సవివరమైన అధ్యయనాలు ఇప్పటికి ఎన్నో జరిగాయని ఇంకా జరుగాల్సిన అవసరం ఉందన్నారు. అమెరికాలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ బెతేడ్‌సా డా. సి.విజయసారథి మాట్లాడుతూ డీఎన్ఏ మరమ్మతులు, వ్యాదులు సంక్రమించేందుకు కారణాలు, పరిష్కారాలపై తన అనుభవాలను వివరించారు. ఈ సందర్భంగా జువాలజీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్లు సీసీఎంబీ డైరెక్టర్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఓఎస్‌డీ టూ వైస్ చాన్సలర్ ప్రొ.రెడ్యానాయక్, సదస్సు ఆర్గనైజింగ్ సెక్రటరీ, జువాలజీ విభాగం హెడ్ ప్రొ.ఎం.మాధవి, జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, బీవోఎస్ చైర్మన్ ప్రొ.జితేందర్ కుమార్ నాయక్, కో జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు ప్రొ.ఏ.వి రాజశేకర్, ప్రొ.శ్రీనివాసులు, డా. ఎస్.పద్మజ, ఫ్యాకల్టీ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొ.కరుణాసాగర్, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ.బి. వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## వయో వృద్ధులకు వైద్య శిబిరం



అల్వాల్, డిసెంబరు 20 ప్రభాతవార్త: అల్వాల్ వయో వృద్ధులు కోసం ప్రత్యేకంగా వైద్య శిభిరం జరిగింది. వెంకటాపురం పోచమ్మ గుడి వద్ద రెడ్ క్రాస్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన శిబిరంలో పెద్ద సంఖ్యలో వృద్ధులు పరీక్షలు చేయించుకున్నారు. మందులు ఉచితంగా అందించడంతో పాటుగా పలు శస్త్ర చికిత్సలు కోసం పలు సూచనలు సలహాలు వైద్యులు అందించారు.

### సీఎంను కలిసిన బీసీ విద్యార్థి సంఘం నాయకులు

అల్వాల్, డిసెంబరు 20 ప్రభాతవార్త: బీసీ విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షుడు విక్రం గౌడ్ బుధవారం సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. అసెంబ్లీలోని ముఖ్యమంత్రి చాంబర్‌లో సీఎంని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన అనేక ఆందోళన కార్యక్రమాలులో రేవంత్ రెడ్డి చురుకుగా పాల్గొన్నారని విక్రం గౌడ్ తెలిపారు. ఉద్యమాలకు అండదండలు అందించిన సీఎంను మర్యాద పూర్వకంగా కలిసినట్లు ఆయన పేర్కొన్నారు.

### నో బ్రోకర్ హౌసింగ్ యాప్ ద్వార చీటింగ్

అడ్డగుట్ట, డిసెంబర్ 20 ప్రభాతవార్త: నోబ్రోకర్ హౌసింగ్ యాప్ ద్వార పరిచయమైన ఓ వ్యక్తి ఇల్లు అద్దెకు కావాలని చెప్పి యజమాని ఖాతాలో నుంచి నగదు అపహరించిన ఘటన తుకారాంగేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై.దయాకర్ కథనం ప్రకారం. అడ్డగుట్టకు చెందిన నర్సింహ్మా తన ఇంట్లో సింగిల్ బెడ్‌రూం ఖాళీగా ఉందని అద్దెకు ఇస్తానంటూ నో బ్రోకర్ హోసింగ్ యాప్ ద్వార ఫోస్ట్ పెట్టాడు. ఈ నెల 11న గుర్తు తెలియని వ్యక్తి నర్సింహ్మాకు ఫోన్ చేసి తాను ఆర్మీ ఉద్యోగినని తనకు ఇల్లు అద్దెకు కావాలని చెప్పి ఇంటి పోటోస్ పంపమని చెప్పాడు. ముందుగా అడ్వాన్స్ పంపుతానని ఇంటి యజమాని నర్సింహ్మాకు రూ.5 పోన్‌పేలో పంపించమని చెప్పాడు. ఇది నమ్మిన ఇంటి యజమాని వెంటనే రూ. 5ను అతనికి యూపిఐ నెంబర్‌కు పంపాడు. కొద్ది సేపటికే నర్సింహ్మా అకౌంట్ నుంచి రూ.22,495,రూ. రూ. 22,500, రూ.39,417 మొత్తం రూ. 84,412 కట్ అయ్యాయి. దీంతో తాను మోస పోయినట్లు గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.



రెవెన్యూ డివిజన్ అధికారులకు ఓటు నమోదుపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## ఓటు నమోదుపై అవగాహన సదస్సు

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 20, ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్ కార్యాలయంలో బుధవారం బూత్ లెవెల్ ఆఫీసర్స్‌కు రెవెన్యూ అధికారులచే జనవరి 1, 2024 సమ్మరీ రివిజన్ గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ పి. వేమన రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో బూత్ లెవెల్ ఆఫీసర్లకు మాస్టర్ ట్రైనర్స్‌తో పాటు మున్సిపల్ కమిషనర్ పలు సూచనలు చేశారు. కొత్తగా ఓటరు నమోదుతో పాటు ఓటు హక్కు కొరకు చేర్పులు, మార్పులపై దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన తదితర అంశాలపై బూత్ లెవెల్ అధికారులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్‌తో పాటు రెవెన్యూ అధికారులు, బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా నవగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు



పూజలు చేస్తున్న సర్పంచ్, తదితరులు

**షాబాద్, డిసెంబర్ 20, ప్రభాతవార్త :** నవగ్రహ ప్రతిష్టాపన కార్యక్ర మాల్లో భాగంగా మొదటి రోజు బుధవారం మండల పరిధిలోని బొబ్బిలిగామలో గణపతిపూజ, పుణ్యావాచనం, రక్షాబంధన, ఆచార్య దిరుత్వావరుణ, పంచగవ్యమేలన, ప్రాశన, అఖండదీప స్థాపన, వాస్తు, నవగ్రహా, యోగిని, క్షేత్రపాలక, సర్వలోక భద్ర, మంటపదేవ తావాహన, ప్రధాన కలశ స్థాపన, మూల మంత్రజపానుష్టానములు, జలాధివాసము, కుండ సంస్కార పూర్వక అగ్ని ప్రతిష్టాపన, గణపతి హోమం వేదపడింతుల మంత్రోచ్ఛరణలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్య క్రమంలో సర్పంచ్ దండు అర్చనసుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ పర్వేద మల్లేష్, గ్రామస్థులు దండు యాదవరెడ్డి, సుదర్శన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## నేడు విద్యుత్ సమస్యలపై పరిష్కార వేదిక

**షాబాద్, డిసెంబర్ 20, ప్రభాతవార్త :** విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకు మండల పరిధిలోని ఏట్లఎర్రవల్లి గ్రామంలో గురువారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు షాబాద్ విద్యుత్ ఏఈ నరేందర్ ఓ ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సమస్యలపై గ్రామంలో ప్రజావాణిలో వినియోగదారుల నుండి వచ్చిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిష్కరించేందుకు ఉన్నత స్థాయి విద్యుత్ అధికారులతో కూడిన వేధిక ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వినయోగదారులు తమ విద్యు త్ సమస్యలను ప్రజావాణిలో అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు.

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం



ఉచిత వైద్యశిబిరంలో వైద్యులు

**షాబాద్, డిసెంబర్ 20, ప్రభాతవార్త :** ఉచిత వైద్య శిబిరాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చిన్న సోలిపేట్ సర్పంచ్ బి.రమ్యరామచంద్రారెడ్డి అన్నారు. షాబాద్ మండల పరిధిలోని చిన్న సోలిపేట్ గ్రామంలో వెల్స్పున్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పట్నం మహేందర్‌రెడ్డి ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ ఆరోగ్య శిభిరాన్ని సర్పంచ్ బి.రమ్యరామచంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ శిబిరంలో 243 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు, ఇంజెక్షన్లు ఇచ్చారు. 37మందిని ఆపరేషన్ కోసం రీఫర్ చేశారు. గురువారం ప్రత్యేకంగా బస్సులో తీసుకెళ్లి ప్రీ ఆపరేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో పట్నం మహేందర్‌రెడ్డి ఆసుపత్రి డాక్టర్లు, వెల్స్పున్ పౌండేషన్ జీఎం సురేఖ, ప్రాజెక్టు మేనేజర్ భద్రయ్య, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## తలకొండపల్లి ఎంపిపిపై అవిశ్వాస తీర్మానం



ఆర్డీవోకు అవిశ్వాస తీర్మానాన్ని అందజేస్తున్న ఎంపిటిసిలు

**తలకొండపల్లి డిసెంబరు20,ప్రభాతవార్త :** తలకొండపల్లి ఎంపిపి నిర్మలపై ఏడుగురు ఎంపిటిసి సభ్యులు అవిశ్వాస తీర్మానాన్ని కందుకూరు ఆర్డీవో సూరజ్ కుమార్‌కు బుధవారం అందజేశారు. అందజేసిన వారిలో వైస్ ఎంపిపి శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు జోగు రమేష్, అంబాజీ, సుధాకర్ రెడ్డి, సునీత, హేమ, పెంటమ్మలు ఉన్నారు.

## పంటల నమోదును పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

**దోమ.డిసెంబర్ 20 ప్రభాతవార్త.** మండలములో వేసిన, వేయబోతున్న పంటల వివరాలను గ్రామాలలో పరిశీలించి, సక్రమంగా నమోదు చేయాలని వికారాబాద్ జిల్లా వ్యవసాయ అదికారి గోపాల్ తెలిపారు. బుదవారం నాడు దోమ మండల పరిదిలోని కొండాయపల్లి గ్రామములో వేసిన వేరుశనగ పంటలను పరిశీలించారు. ఈ సందర్బముగ ఆయన మాట్లాడుతూ రైతులు పొలాల్లో వేసిన పంటలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అన్నారు. సీజన్‌ల వారిగా ఎన్ని రకాల పంటలు వేశారు, ఎంత శాతం వేశారనేది నమోదు జరుపాలని పేర్కొన్నారు. మండలములో వ్యవసాయ అదికారి, ఆయా గ్రామాల్లో ఉన్న విస్తరణ అదికారులు రైతులకు అందుబాటులో ఉండి రైతులకు సూచనలు సలహాలు అందించాలని తెలిపారు. రైతుబందు, రైతు బీమాకు సంబందించిన ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ సమయాకూలంగా చేయాలని అదికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమములో వ్యవసాయ అదికారి ప్రబాకర్‌రావు, ఆయా గ్రామాల విస్తరణ అదికారులు, కావ్య, చెన్నయ్య, శ్వేత, రైతులు పాల్గొన్నారు.

# భీం భరత్‌ను కలిసిన భూనిర్వాసితులు

**షాబాద్, డిసెంబర్ 20, ప్రభాతవార్త :**
షాబాద్ మండలం చందన్‌వెల్లి భూనిర్వాసితులు చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామెన భీం భరత్‌ను కలిసి తమ భూములను లాక్కొని బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో బడా కంపెనీలకు అధికారులు కట్టబెట్టి రైతుల బతుకులను ఆగం చేశారని భూనిర్వాసితులు వాపోయారు. భూబాధితులకు నష్టపరిహారం ఇవ్వకుండా అధికారులతో కుమ్మక్కై గ్రామపంచాయతీ నుండి మంత్రివర్గం వరకు టీఆర్‌ఎస్ నాయకులకు ముడుపులు అందాయని రైతులు ఆరోపించారు. ఈ విషయంపై ఆర్డీవో, ఎమ్మెల్యే, మంత్రి కేటీఆర్‌కు వివరించిన ఫలితం లేకుండా పోయిందన్నారు. హైతాబాద్ చౌరస్తాలో 40రోజుల పాటు నిరాహార దీక్ష చేస్తే ముడుపులు అందిన నాయకులు రాత్రికి రాత్రే దీక్ష శిభిరాన్ని తొలగించి రైతులను భయభ్రాంతులకు గురి చేశారన్నారు. రాహుల్‌గాంధీ తలపెట్టిన భారత్ జోడోయాత్రలో భాగంగా అప్పటి సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క భారత్ జోడో యాత్రలో భాగంగా షాబాద్ మండలం హైతాబాద్ చౌరస్తాలో చందన్‌వెల్లి భూనిర్వాసితులు కలిసి 2వేల ఎకరాలు భూమిని టీఆర్‌ఎస్ ప్రభుత్వం లాక్కుందని జరిగిన అన్యాయం గురించి వివరించడం జరిగిందన్నారు. భట్టి విక్రమార్క స్పందించి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే తగిన న్యాయం చేస్తామని రైతులకు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సందర్భంగా తమకు న్యాయం చేయాలని భూనిర్వాసితులు కోరారు. భీం భరత్ స్పందిస్తూ.... భూమి లేని నిరుపేదలకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరాగాంధీ కుల,మత బేదం లేకుండా అన్ని వర్గాల వారికి భూములు పంచిందన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో అధికారంలోకి వచ్చిన వెంటనే పోడు భూములకు, అసైన్డ్ భూములకు, లావన్ భూములకు పట్టాలిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, తప్పకుండా అమలు చేస్తామని, బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో చందన్‌వెల్లి భూబాధితులు వేమారెడ్డి, చేవెళ్ల స్వామి, రాంచెంద్రయ్య, సలీం, సత్తయ్య, కిష్టయ్య, నర్సింలు, మల్లయ్య, శ్రీనివాస్, శోభ, ఇంద్రమ్మ, లక్ష్మమ్మ, రైతులు తదితరులు ఉన్నారు.



మహరాజ్ పేట్ మండల పరిషత్ ప్రాధమిక పాఠశాలలో జరుపుకున్న స్వయం పరిపాలన దినోత్సవం

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**శంకర్‌పల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త:** మహరాజ్ పేట్ మండల పరిషత్ ప్రాధమిక పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి 5వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించారు. జిల్లా విద్యాధికారిగా సాయి వినోద్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులుగా పి. దివ్య, వివిధ విద్యార్థులు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టిన వారు ఒక రోజు ఉపాధ్యాయులు అయి తమ తమ సాధక బాధలు చెప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎండి తాహేర్ అలి, ఉపాధ్యాయులు రవీందర్‌రెడ్డి, కృష్ణ, రియాజ్, జ్యోతి, అంగన్‌వాడి ఉపాధ్యాయులు సులోచన, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా స్టోరీ టెల్లింగ్ పోటీ



స్టోరీ టెల్లింగ్ కాంపిటేషన్‌లో పాల్గొన్న విద్యార్థులు

**శంకర్‌పల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త:** విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించడానికి శంకర్‌పల్లి నారాయణ విద్యాసంస్థ స్టోరీ టెల్లింగ్ కాంపిటేషన్ (కథలు చెప్పే పోటీ) ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం. దివ్య మాట్లాడుతూ ఇటువంటి పోటీల వల్ల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సమాచార నైపుణ్యం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాల్గొని వారిని అభినందించారు. నారాయణ విద్యా సంస్థల జీఎం గోపాల్‌రెడ్డి, ఏజీఎం పల్లి కుమార్, ప్రిన్సిపాల్ దివ్య, కో ఆర్డినేటర్స్ వనిత, కనకరాజు, హైస్కూల్ డీన్ శ్రీకాంత్, ప్రైమరీ, ప్రిప్రైమరీ వైస్ ప్రిన్సిపాల్ సనోవర్, భాగ్య లక్ష్మి, ఏఓ రాజేందర్, తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

**శంకర్‌పల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త:** చెట్ల కొమ్మల తొలగింపు, ఇతర నిర్వహణపరమైన పనుల కారణంగా ఈ నెల 21 గురువారం ఉదయం పది గంటల నుంచి సాయంత్రం వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని శంకర్‌పల్లి ఆపరేషన్స్ ఏఏఈ టి.ప్రదీప్‌కుమార్ తెలిపారు. పర్వేద, ఎర్వగుడ, మంచర్లగూడ, మరాఠీగూడ, కొత్తగూడ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపోతుందని పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లోని ప్రజలు విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు.

## ఎస్‌బిఐ బ్యాంకులో సిబ్బందిని పెంచండి

**బొంరాస్‌పేట్, డిసెంబర్20, ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బొంరాస్‌పేట్ శాఖలో సిబ్బంది కొరతను తీర్చాలంటూ రీజినల్ మేనేజర్(ఆర్ఎం)కు వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీ హక్కుల పోరాటసమితి జిల్లా అధ్యక్షులు కోత్తూర్ చంద్రయ్య వినతిపత్రం అందించారు. సిబ్బంది కొరతతో రైతులు, ఖాతాదారులకు చాలా ఇబ్బందిగా ఉందని, కోత్త సిబ్బందిని నియామించడంతో అందరికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. సిబ్బంది కొరతతో బ్యాంకు అనుబంధగా ఉన్న గ్రామాలలో సూమారు 6వేలమంది ఖాతాదారులు ఉన్నారని వీరితోపాటు రైతులకు రైతుబంధు, కోత్తగా పంట రుణాలు మంజూరు చేయడం అలస్యం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు రవిందర్, తదితరులు పాల్గోన్నారు.

## మురుగు కాలువలో గుర్తు తెలియని శిశువు మృతదేహం

### మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు

### కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్న పోలీసులు

**షాద్‌నగర్, డిసెంబర్ 20, (ప్రభాతవార్త) :** అభం శుభం తెలియని శిశువు మృతదేహం మురుగు కాలువలో తెలుతు కనిపించిన సంఘటన షాద్‌నగర్ పట్టణ నడిబొడ్డులోని ఇందిరానగర్ కాలనీలో కనిపించింది.. ఇండ్ల మధ్యలో ఉన్న మురుగు నీటి కాలువలో శిశువు మృతదేహం కనిపించడంతో పట్టణం ఉలిక్కిపడింది. దీంతో స్థానికులు విషయం పోలీసులకు తెలియజేయడంలో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు శిశువు మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలియజేశారు. శిశువు మృతదేహం ఎక్కడి నుంచి వచ్చింది, ఎవరు పడవేశారు అన్న విషయాలు ఇంకా తెలియరాలేదు. మురుగు నీటిలో శిశువు మృతదేహం లభ్యం కావడంతో కావడంతో స్థానికులు తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నారు.

## బిఎల్‌ఓలకు శిక్షణ కార్యక్రమం



శిక్షణ కార్యక్రమంలో బిఎల్‌ఓలు

**బొంరాస్‌పేట్, డిసెంబర్20, ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ తహసీల్దార్ వేంకటేష్ అధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బిఎల్‌ఓలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. త్వరలో నిర్వహించనున్న గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన బిఎల్‌ఓలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించి కోత్తగా ఓటర్ల నమోదు, తొలగింపు అడ్రస్‌మార్పు, చేర్పులకు సంబంధించిన అంశాలపై వారికి శిక్షణ ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపతహసీల్దార్ రవి, ఆర్ఐ రవిచారి, పంచాయతీ కార్యదర్శులు, బిఎల్‌ఓలు పాల్గోన్నారు.

## వజ్రేశ్‌యాదవ్, సుధీర్‌రెడ్డిలను కలిసిన నాయకులు

**ఘట్‌కేసర్, డిసెంబర్ 20, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు బుధవారం టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్, మేడ్చల్ మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్‌రెడ్డిలను కలిశారు. ఘట్‌కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్ ఆధ్వర్యంలో పలువురు కౌన్సిలర్లు, నాయకులు వారి నివాసాలకు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి వచ్చారు. మేడ్చల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం, ప్రభుత్వ సంక్షేమ పథకాలుపై నాయకులు వారితో చర్చించారు. మున్సిపల్ కౌన్సిలర్లు కడుపొల్ల మల్లేశ్, కుతాడి రవీందర్, నాయకులు బర్ల రాధాకృష్ణ, నాగభూషణం, రవీందర్, శ్రీనివాస్, అబ్దుల్‌ఖయ్యూమ్, కుమార్, సురేశ్, సుధాకర్, రాజు, జగదీష్ తదితరులు ఉన్నారు.



పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ అద్యక్షులుల

## పత్తి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**కొడంగల్, డిసెంబర్ 20ప్రభాతవార్త** సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ అధ్యక్షులు కట్కం శివకుమార్‌గుప్త కోరారు. కొడంగల్ మండల పరిధిలోని చిన్ననందిగామ సమీపంలోని విజయ కాటన్ మిల్లులో పత్తికొనుగోలు కేంద్రాన్ని ప్రారంబించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ.7020 చొప్పున పత్తిని కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. కనీస మద్దతు ధరతో రైతుల నుంచి పత్తిని కొనుగోలు చేయనున్నట్లు పేర్కొన్నారు. కేంద్రానికి వచ్చే రైతులు తమతో పాటు బ్యాంకు పాసుబుక్కు, ఆధార్‌కార్డు, పట్టా పాసుబుక్కు జిరాక్స్ తీసుకురావాలని రైతులకు సూచించారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పత్తిని మధ్య దళారులను ఆశ్రయించి మోసపోకుండా ప్రభుత్వం నిర్ణయించిన పత్తికొనుగోలు కేంద్రంలోనే విక్రయించాలని తెలిపారు. కార్యక్రమంలో సీసీఐ అధికారి గజానంద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ సూపర్‌వైజర్ దేవదత్తు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులు సమాజానికి చేస్తున్న సేవ వెలకట్టలేనిది



పంచాయతీ కార్మికులకు దుప్పట్లను పంపిణీ చేస్తున్న డా.భాస్కరయోగి

**చేవెళ్ల, డిసెంబర్ 20 ప్రభాతవార్త :** పారిశుద్ధ్య కార్మికులు సమాజానికి చేస్తున్న సేవ వెలకట్టలేనిదని జాతీయ సాహిత్య పరిషత్ సంఘటన కార్యదర్శి డా.భాస్కరయోగి అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్మికులకు సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ... కులమతాలకతీతంగా అందరూ ఒక్కటే అన్న భావన కల్పించాలన్న లక్ష్యంతో సామాజిక సమరసత వేదిక పనిచేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ కులమతాలకతీతంగా జీవించాలని తెలిపారు. కరోనా కష్టకాలంలో కార్మికులు చేసిన సేవను ఈ సందర్బంగా ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో విభాగ్ సంయోజక్ దామోదర్‌రెడ్డి, సర్పంచ్ శైలజా ఆగిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, ఆగిరెడ్డి, మల్లేష్, కృష్ణారెడ్డి, జైపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, అనంతరెడ్డి, విఠల్‌రెడ్డి, సమతా తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌బిఐ బ్యాంకులో సిబ్బందిని పెంచండి



ఆర్ఎంకు వినతిపత్రంను అందిస్తున్న నాయకులు

**బొంరాస్‌పేట్, డిసెంబర్20, ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బొంరాస్‌పేట్ శాఖలో సిబ్బంది కొరతను తీర్చాలంటూ రీజినల్ మేనేజర్(ఆర్ఎం)కు వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీ హక్కుల పోరాటసమితి జిల్లా అధ్యక్షులు కోత్తూర్ చంద్రయ్య వినతిపత్రం అందించారు. సిబ్బంది కొరతతో రైతులు, ఖాతాదారులకు చాలా ఇబ్బందిగా ఉందని, కోత్త సిబ్బందిని నియామించడంతో అందరికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. సిబ్బంది కొరతతో బ్యాంకు అనుబంధగా ఉన్న గ్రామాలలో సూమారు 6వేలమంది ఖాతాదారులు ఉన్నారని వీరితోపాటు రైతులకు రైతుబంధు, కోత్తగా పంట రుణాలు మంజూరు చేయడం అలస్యం అవుతుందన్నారు. ఈ కార్య క్రమంలో రజక సంఘం అధ్యక్షులు రవిందర్, తదితరులు పాల్గోన్నారు.

## దేవరయాంజాల్ నుంచి శబరికి బయలు దేరిన అయ్యప్పమాలదార స్వాములు



దేవరయాంజాల్‌లో ఆలయంలో పూజలు చేసి శబరికి ఇరుముడులతో బయలు దేరుతున్న అయ్యప్పమాలధార స్వాముల దృశ్యం

**శామీర్‌పేట, డిసెంబరు 20, ప్రభాతవార్త**
దేవరయాంజాల్ గ్రామంలో అయ్యప్పస్వాములు సుమారు 41రోజుల పాటు దీక్షలు చేపట్టి ఇరుముడులతో శబరికి బుధవారం బయలు దేరారు. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో పూజలు చేసి శబరికి ఇరుముడులతో బయలు దేరారు. ఘనపురం రాజు గురుస్వామి ఆధ్వర్యంలో సుమారు 17మంది అయ్యప్పమాలధార స్వాములకు సత్యం గురుస్వా మి ఇరుముడులు కట్టారు. ఆ తరువాత శబరికి బస్సులో బయలు దేరారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు, పలువురు స్వాములు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డేటా సైన్స్‌తో విద్యార్థులకు ఉపయోగాలు: ప్రసాద్

**ఘట్‌కేసర్, డిసెంబర్ 20, ప్రభాతవార్త:** విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఎల్‌టిఐమైండ్‌ట్రీ సీనియర్ మేనేజర్ ప్రొఫెసర్ వివిఎస్ఆర్ ప్రసాద్ వోరుగండి అన్నారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో బుధవారం డేటాసైన్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఐఈఈఈ(సిఐఎస్) స్టూడెంట్ చాప్టర్, ఎల్‌టిఐ మైండ్‌ట్రీ సహకారంతో బిటెక్ 3వ సంవత్సరం విద్యార్థులకు డైటాసైన్స్ ఇన్‌సైట్స్‌పై అవగాహన కలి ్పంచారు.



పడిపూజ చేస్తున్న అయప్ప స్వాములు

## కనుల పండువగా అయ్యప్ప పడిపూజ

**నందిగామ డిసెంబరు20, ప్రభాతవార్త :** నందిగామ మండలం అంతిరెడ్డి గూడ లో బుధవారం గురుస్వామి గడ్డల యాదగిరి ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన అయ్యప్ప పడిపూజ కార్యక్రమం కన్నుల పండుగగా సాగింది. గురుస్వామి శ్రీశ్రీ గిరీష్ నాయర్ నేతృత్వంలో సాగిన ఈ మహా పడిపూజ స్వాముల శరణు ఘోషతో మార్మోగి అత్యంత భక్తిశ్రద్ధలతో సాగింది. చుట్టుపక్కల గ్రామాల నుండి అయ్యప్ప స్వాములు, భక్తులు, బంధుమిత్రులు , భారీ సంఖ్యలో హాజరై స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. ఈ పూజ కార్యక్రమానికి జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్, కేశంపేట ఎంపిపి రవీందర్ యాదవ్, బిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు ఎం.విఠల్, పట్వారి శ్రావణ్ కుమార్, ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ, దేపల్లే కుమార్ గౌడ్, చంద్రాపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు జిల్లెల బాల్ రెడ్డిలు హాజరై మాట్లాడారు.. ఈ వేడుకల్లో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దేపల్లే శంకరయ్య గౌడ్, గురుస్వాములు హరిజీవన్, సుదర్శన్ గౌడ్, దేపల్లే అశోక్ గౌడ్, మేక్కొండ కుమార్ గౌడ్, తుమ్మల నరసింహులు యాదవ్, తుమ్మల నర్సింగ్ యాదవ్, గడ్డల శ్రీశైలం, మెక్కం రాజు, గోపాల్ యాదవ్, యాదయ్య, తుప్పుడు నర్సింలు, కృష్ణ, లింగంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ జీవితం ఉన్నతమైనది

### జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్



హెడ్ మాస్టర్ ఏవి దినేష్ శాలిని దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు,ప్రజాప్రతినిధులు

**నందిగామ డిసెంబరు20, ప్రభాతవార్త:** ఉపాధ్యాయ జీవితం ఉన్నతమైందని ,రేపటి సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులేనని జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ స్పష్టం చేశారు. బుధవారం నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించి హైదరాబాద్ సాహెబ్ నగర్ పాఠశాలకు బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయుడు ఏవి దినేష్ శాలిని దంపతులను ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వి సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ హాజరై మాట్లాడారు....దినకరుడు, విశాల హృదయుడు, నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి దినేష్ చేసిన సేవలు అభినందనీయమన్నారు. అనంతరం ఎంపిపి ఎం.ప్రియాంక శివశంకర్ గౌడ్, నందిగామ సర్పంచ్ జిల్లెల వెంకటరెడ్డి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో దినేష్ చేసిన కృషి మరువలేమన్నారు. అనంతరం బదిలీపై వెళ్తు న్న దినేష్ శాలిని దంపతులను పూలమాలలు, శాలువాలు వేసి సన్మానించారు. ఎంపిడివో బాల్ రెడ్డి, ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, దేపల్లే కుమారస్వామి గౌడ్, ఎంఈఓ కృష్ణా రెడ్డి, కాంగ్రెస్ నేత జిల్లెల బాల్ రెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ జంగారీ రాములు, వైస్ చైర్మన్ భాగ్యమ్మ, ఉపాధ్యాయులు జగదీశ్వర్, ఉమా మహేశ్వర్ చంద్రశేఖర్, శ్రీనివాస్, పూర్ణచందర్, రాజు రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రత్నయ్య పాల్గొన్నారు.

## ప్రజలు బాధ్యతాయుతంగా మెలగాలి

### ఏసిపి రంగస్వామి



సిబ్బందికి సూచనలు చేస్తున్న ఏసిపి రంగస్వామి

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 20,(ప్రభాతవార్త):** ప్రజలు భాధ్యతయుతంగ మెలగాలని ఏసిపి రంగస్వామి అన్నారు. బుధవారం జిల్లెడు చౌదరిగూడ పోలీస్ స్టేషన్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు పోలీసులపై ఆదరపడకుండ ఉండాలని అన్నారు. గ్రామాల్లో, షాపుల వద్ద సిసి కేమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. ఒక్క సిసి కెమెర ఉండడం వల్లన ఎంతో మందికి మేలు జరుగుతుందని ఆయన పెర్కొన్నారు. ఇందులో భాగంగ సిబ్బందికి వర్టికల్, విధినిర్వహనపై సూచనలు సలహాలు చేశారు. అదే విదింగా పోలీస్ స్టేషన్‌లో రికార్డుల నిర్వహన, కేసుల స్థితిగతులపై ఎస్ఐ సక్రంను అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నెలకొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రజలతో మమేకమై ఉన్నప్పుడే వారు పోలీసులతో స్నేహంగ ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ లక్ష్మిరెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 20,(ప్రభాతవార్త):** కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌ఓ జయలక్ష్మి అన్నారు. బుధవారం విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమంలో భాగంగా జిల్లెడు చౌద రిగూడ మండలంలోని ఇంద్రానగర్, జాకారం, ధర్మ్యతాండ గ్రామా ల్లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఏర్పా టు చేసిన సమావేశంలో విజయలక్ష్మి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతా ల్లోని పేద ప్రజల కోసం నిర్వహిస్తున్న వైద్య శిబిరాలలో ఆయు ష్మాన్ భారత్, బీపి, షుగర్, జనరల్ వైద్య పరీక్షలపై అవగాహన కల్పిస్తున్నట్లు ఆమె పెర్కోన్నారు. ఎంపిడిఓ మహే ష్‌బాబు, ఎంపిహెచ్‌ఓ ప్రభులింగం, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ భారతి, ఏడిఎ రాజరత్నం, ఏఓ కృష్ణమోహన్, ఉప సర్పంచ్ శేఖర్, అంగన్ వాడి సూపర్ వేజర్ విజయలక్ష్మి, బిజెపి రాష్ట్ర నాయకుడు అందె బాబయ్య, శ్రీనివాస్, భూపాలచారి, అనిల్, లింగం, అక్రమ్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నాం.



మాట్లాడుతున్న డిప్యూటి డిఎం అండ్ హెచ్‌ఓ విజయలక్ష్మి

## బాలాపూర్‌లో అదనపు తరగతి గదుల నిర్మాణాలను పరిశీలించిన డిప్యూటీ మేయర్




నిర్మాణాలను పరిశీలిస్తున్న బడంగ్‌పేట్ డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్

**సరూర్‌నగర్, డిసెంబర్ 20 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్‌లోనున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మిస్తున్న అదనపు తరగతి గదుల నిర్మాణాలను బుధవారం కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్ పరిశీలించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులతో కలిసి ఆయన నిర్మాణంలో ఉన్న కట్టడాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పనులను వేగవంతం చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. అనంతరం డిప్యూటీ మేయర్ పాఠశాలలోని తరగతి గదులను సైతం పరిశీలించి విద్యార్థుల చదువుపై ఆరా తీశారు. ఇందులో భాగంగా ఆయన విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు.

## రేపు మీర్‌పేట్ శ్రీ ద్వారకామాయి సాయిబాబా పీఠంలో గీతా జయంతి

**సరూర్‌నగర్, డిసెంబర్ 20 ప్రభాతవార్త:** ఈ నెల 22వ తేదీ శుక్రవారం మీర్‌పేట్ ప్రశాంతిహిల్స్ రోడ్ నెంబర్ 5లోని శ్రీ ద్వారకామాయి సాయిబాబా పీఠంలో గీతా జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పీఠాధిపతి, శ్రీ దత్త సిద్ధాంత ఆది కర్త పూజ్యశ్రీ గోపాలకృష్ణానంద స్వామీజీ తెలిపారు. శ్రీకృష్ణ భగవానుడు బోధించిన భగవద్గీత జన్మించి 5160 సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో పీఠంలో గీతా జయంతిని తలపెట్టామని స్వామీజీ వెల్లడించారు. ఈ సందర్భంగా బాబా సన్నిధిలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఉదయం 10గంటలనుండి మధ్యాహ్నం 12 గంటల వరకు గీతా ప్రవచనాలు, భగవద్గీత గానం చేస్తామని గోపాలకృష్ణానంద స్వామీజీ పేర్కొన్నారు. ఆత్మ జ్ఞాన ప్రచారంలో భాగంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ఆసక్తి గల భగవత్ భక్తులు హాజరుకావచ్చని స్వామీజీ తెలిపారు.

## శంకేశ్వర్ బజార్ బస్తీలోని నాలాలో పూడికతీత చేపట్టాలి: కార్పొరేటర్ అరుణ



నాలాను పరిశీలిస్తున్న కార్పొరేటర్ అరుణ రవీందర్‌రెడ్డి

**సైదాబాద్, డిసెంబరు 20 ప్రభాతవార్త:** సైదాబాద్‌డివిజన్‌పరిధిలోని శంకేశ్వర్ బజార్ బస్తీలో కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి బుధవారం అధికారులతో కలిసి పాదయాత్ర చేస్తూ స్థానిక సమస్యలతో పాటు నాలాను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాలాలో పూడిక తీత పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. డివిజన్‌లోని సమస్యలన్నింటిని ప్రణాళికాబద్ధంగా పరిష్కరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇ వెంకన్న, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజ్ కుమార్, స్థానికులు నర్సింహా, శ్రీనివాస్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.


## సీసీ రోడ్డు నిర్మాణం పనులను పరిశీలించిన కార్పొరేటర్ పన్నాల



రోడ్డు నిర్మాణం పనులను పరిశీలిస్తున్న కార్పోరేటర్ పన్నాల

**నాచారం, డిసెంబర్ 20 ప్రభాతవార్త:** ఓల్డ్ మల్లాపూర్‌లోని సంజయ్ పార్కు వద్ద జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణం పనులను కార్పోరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి పర్యవేక్షించారు. పనుల్లో నాణ్యతప్రమాణాలు పాటించాలని కార్పోరేటర్ కాంట్రాక్టర్, అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ రూపా, ఏఈ శ్రవంతి, వర్క్‌ఇన్స్‌పెక్టర్ భిక్షపతితో పాటు స్థానికులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి విశ్వకర్మ నేతల సత్కారం



ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని సత్కరిస్తున్న రామంతాపూర్ విశ్వకర్మ సంఘం నేతలు

**ఉప్పల్, డిసెంబరు 20 ప్రభాతవార్త :** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని మంగళవారం రామంతాపూర్ విశ్వకర్మ సంఘం నేతలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రామంతాపూర్‌లో జరిగిన కార్యక్రమంలో రామంతాపూర్ విశ్వకర్మసంఘం నేతలు కె.ఎన్.చారి, వెంకటేష్‌చారి, రామస్వామి, రవిచారి, కనకచారి, ఎల్లా వెంకటేశ్‌చారి, వెంకటాచారి, వేణుచారి, బాలకృష్ణచారి, పద్మాచారి తదితరుల ఆధ్వర్యలో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రామంతాపూర్ విశ్వకర్మ సంక్షేమ సంఘం అభివృద్ధిని తన వంతు కృషి చేస్తామన్నారు. విశ్వకర్మ కులస్థులు రాజకీయంగా, ఆర్థికంగా రాణించాలని, వారికి తన వంతు చేయూత అందిస్తానన్నారు. ఉప్పల్‌లో బిఆర్‌ఎస్ విజయానికి విశ్వకర్మ సంఘం నేతలు చేసిన కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నేత రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ గంధం జ్యోష్ణ నాగేశ్వర్‌రావు, పలువురు బిఆర్‌ఎస్ నేతలు పాల్గొన్నారు.

**కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావ్ ఆధ్వర్యంలో...**

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని రామంతాపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావ్ పలువురు పార్టీ నేతలతో కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు వెంకట్రావ్ మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గం పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. రామంతాపూర్ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకుని రావాలని, తక్షణమే వాటిని పరిష్కారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతినగర్ కాలనీ అధ్యక్షుడు బి.వెంకట్‌రెడ్డి, పలువురు కాలనీ నేతలు పాల్గొన్నారు.

## బాక్స్ డ్రైన్ పనులు త్వరగా పూర్తి చేయాలి : కార్పొరేటర్ గీత ప్రవీణ్



బాక్స్ డ్రైన్ పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ తదితరులు

**ఉప్పల్, డిసెంబరు 20 ప్రభాతవార్త :** ఉప్పల్ సర్కిల్ చిలుకానగర్ డివిజన్ బ్యాంక్ కాలనీలో గత ఎన్నికల ముందు ప్రారంభించిన బాక్స్ డ్రైన్ పనులను యుద్ధప్రాతిపధికన పూర్తి చేయాలని స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం మున్సిపల్, జలమండలి అధికారులతో కలిసి పలు ప్రాంతాల్లో పర్యటించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గత ఎన్నికల ముందు బ్యాంక్ కాలనీలో బాక్స్ డ్రైన్ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ రావడంతో పనులు పెండింగ్‌లో పడినట్లు తెలిపారు. అధికారులు స్పందించి వెంటనే పనులు పూర్తి చేయాలని కోరారు. డ్రైనేజీ సమస్యపై నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదన్నారు. కొత్త పనుల కొరకు నిధులు అంచనాలు సిద్ధం చేయాలని కోరారు. దీనిపై అధికారులు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఇ నిఖిల్‌రెడ్డి, ఎఇ రాజ్‌కుమార్, జలమండలి మేనేజర్ సత్యనారాయణ, అసిప్‌అలీ, వర్క్ ఇన్‌స్పెక్టర్ కేదార్, బిఆర్‌ఎస్ నేతలు బన్నాల ప్రవీణ్, కొండల్‌రెడ్డి, రామాంజనేయులు, శ్యామ్, బాలు, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్ స్ఫూర్తి ప్రదాత సంత్ గాడ్గే సేవలు చిరస్మరణీయం : బ్రహ్మయ్య



సంత్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

**ఎల్.బి.నగర్ డిసెంబర్ 20 ప్రభాతవార్త:** స్వచ్ఛభారత్ స్ఫూర్తి ప్రదాత సంత్ గాడ్గే బాబా 67 వర్ధంతి వేడుకలను నాగోల్ డివిజన్ సాయినగర్ కాలనీలో తెలంగాణ గాడ్గే రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెద్దవూర బ్రహ్మయ్య, ఆదరణ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిహెచ్‌ఎంసి కార్మికులకు వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా బిజెపి మహిళా ఉపాధ్యక్షురాలు నందికొండ గీతారెడ్డి, మాజీ కార్పొరేటర్ లక్ష్మీ ప్రసన్నగౌడ్, ఎంవి.రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి గాడ్గే బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ గాడ్గే రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెదవూర బ్రహ్మయ్య మాట్లాడుతూ గాడ్గే బాబా చేసిన సేవా కార్యక్రమాలు చిరస్మరణీయమైనవని యువత గాడ్గేను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. అంబేద్కర్‌కి గురువుగా గాడ్గే బాబా అనేక సూచనలు అందించారని కొనియాడారు. స్వచ్ఛభారత్‌పై మొట్టమొదటిగా అవగాహన కల్పించిన వ్యక్తి గాడ్గేబాబా అన్నారు. గాడ్గే బాబా అనేక విద్యాలయాలు, కళాశాలలు, అనాధాశ్రమాలు, ధర్మశాలలు, గోశాలలు నిర్మించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పగడాల ఎల్లయ్య, నాగిళ్ల యాదగిరి, పగడాల ఉమాపతి, పగిళ్ల వెంకటేష్, పున్నం రాములు, జూపల్లి రామకృష్ణ, చెరుకు ఉమేష్ గౌడ్, సిద్దాల అరవింద్, ఆదివాసి గిరిజన వైస్ చైర్మన్ కె.గాంధీ నాయక్, గీత, గౌరమ్మ , మంగమ్మ , రత్నమ్మ, వెంకటేష్ గౌడ్, బాలు, సరిత, జిహెచ్‌ఎంసి కార్మిక సిబ్బంది, వృద్ధులు పాల్గొన్నారు.

## సాయిబాలాజీ కాలనీలో మినీ క్రిస్మస్ వేడుకలు : మేయర్ చిగిరింత పారిజాత



మినీ క్రిస్మస్ వేడుకలకు హాజరైన బడంగ్‌పేట్ మేయర్ పారిజాత

**సరూర్‌నగర్, డిసెంబర్ 20 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి స్వంత డివిజన్ 31లోని సాయిబాలాజీ కాలనీలో మినీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర ్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పారిజాత హాజరై కేకు కట్ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ క్రీస్తు బోధనలు అందరికీ ఆచరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ మాజీ వార్డు మెంబర్ భీమిడి చంద్రపాల్‌రెడ్డి, పాస్టర్, క్రిష్టియన్ అసోసియేషన్ నాయకులు, క్రైస్తవ కుటుంబాల వారు పాల్గొన్నారు.

## రూ.16లక్షలతో నూతన డ్రైనేజీ పనులకు శంకుస్థాపన : కాకుమాను సునీల్



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న సునీల్ తదితరులు

**తుర్కయంజాల్, డిసెంబర్ 20 ప్రభాతవార్త:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమ్మగూడలోని శాంతినగర్ కాలనీ 18వ వార్డులో రూ.16లక్షలతో నూతన డ్రైనేజీ పనులకు టిపిసిసి సభ్యులు, కౌన్సిలర్ కాకుమాను సునీల్ కాలనీ వాసులతో కలిసి శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18వ వార్డు పరిధిలో ఎలాంటి సమస్యలున్న ఆయన దృష్టికి తీసుకువస్తే వెంటనే అధికారులతో మాట్లాడి అభివృద్ధికి జరిగేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు కె.ప్రభాకర్, కాలనీవాసులు రాములు, రాజేష్‌రెడ్డి, చెన్నారెడ్డి, తిరుపతయ్య, రవినాయక్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రమదాన్ దివస్‌లో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో కార్పెంటర్ల శ్రమదానం



ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో శ్రమదానం చేసిన కార్పెంటర్లు, ఇతర నేతలు

**ఉప్పల్, డిసెంబరు 20 ప్రభాతవార్త :** రామంతాపూర్ వెంకట్‌రెడ్డినగర్‌లో పెవికాల్ చాంపియన్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో శ్రమదాన్ దివస్‌లో భాగంగా బుధవారం పలువురు కార్పెంటర్లు శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా చాంపియన్ క్లబ్ అధ్యక్షుడు చెల్లోజు ఎల్లాచారి ఆధ్వర్యంలో క్లబ్ సభ్యులు పాఠశాలలో కుర్చీలు, తలుపులు, బెంచీలు రిపేర్లు చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు చెల్లోజు ఎల్లాచారి, మారేపు రవిచారిలు మాట్లాడుతూ శ్రమదాన్ దివస్ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో విరిగిపోయిన కుర్చీలు, బెంచీలు, ఇతర వస్తువులు రిపేరు చేయిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు తమ వంతు సహకారం అందించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెవికాల్ క్లబ్ సభ్యులు కనకాచారి, బెజ్జంకి రాజు, విశ్వనాదంచారి, రామకృష్ణచారి, కితోజు రాఘవులుచారి, బ్రహ్మచారి, శ్రీకాంత్‌చారి, తఅనిల్‌చారి, సుధాకర్‌చారి, చంద్రమోహన్, ధనుంజయ, ప్రవీణ్, పెవికాల్ సంస్థ ఇంచార్జీ పిరోజ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.కె.పురం డివిజన్‌లో రోడ్డు సమస్యను పరిష్కరించండి: గణేష్ నేత



అరుణకుమారికి వినతిపత్రం అందజేస్తున్న గణేష్ నేత తదితరులు

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 20 ప్రభాతవార్త:** సరూర్‌నగర్ డివిజన్ పరిధిలోని విజయపురి కాలనీ రోడ్ నెంబర్ 1లో ఆర్కేపురం డివిజన్ టెలిఫోన్ కాలనీ నుండి వచ్చే వరద నీరు నిలుస్తుందని, గత ఐదు నెలల క్రితం కాంట్రాక్టర్ సీసీరోడ్డు తవ్వి వదిలి పెట్టారని ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్ నేత పేర్కొన్నారు. కాంట్రాక్టర్ లెవల్ చూసి వర్షం నీరు నిలవకుండా సీసీ రోడ్డు నిర్మించకపోవడం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని సరూర్‌నగర్ సర్కిల్ ఉప కమిషనర్ అరుణ కుమారికి బుధవారం కాంగ్రెస్ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు నెలలుగా సీసీ రోడ్ పనులు పెండింగ్‌లో ఉన్నందున కంకర రాళ్ళు తేలడంతో వివిధ కాలనీలనుండి వచ్చి పోయే, ప్రజలు, వాహనదారులు, కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని ఉపకమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. అందుకు స్పందించి వెంటనే ఉపకమిషనర్ ఈఈ శ్రీనివాస్‌తో మాట్లాడి కాంట్రాక్టర్‌తో వెంటనే పని చేయించాలని, ఇంతకుముందు ఉన్న కాంట్రాక్టర్ చేయకుంటే కాంట్రాక్టర్‌ను మార్చి వెంటనే లెవల్ చూసి సీసీ రోడ్ పనులు పూర్తి చేయించాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ బండి మధుసూదన్‌రావ్, ఎన్‌ఎస్‌యుఐ శివ, దుర్గాప్రసాద్, మణికంఠ, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## రూ.78 లక్షల వ్యయంతో వార్డు కార్యాయ పనులు పూర్తి : కార్పొరేటర్ శాంతి శేఖర్



నిర్మాణంలో ఉన్న వార్డు కార్యాలయాన్ని పరిశీలిస్తున్న కార్పోరేటర్ శాంతిశేఖర్

**నాచారం, డిసెంబర్ 20 ప్రభాతవార్త:** నాచారంలో రూ. 78 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న వార్డు కార్యాలయం పనులు పూర్తి అయ్యాయని త్వరలో ప్రారంభోత్సవం ఉంటుందని కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ పేర్కొన్నారు. బుధవారం కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ జిహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి పనులను పర్యవేక్షించారు. ఇప్పటికే ఒక ఫ్లోరు పనులు పూర్తి అయ్యాయని మరో రెండు ఫ్లోర్లకు ప్రతిపాధనలు తయారు చేయాలని, లిఫ్ట్ సౌకర్యం ఉండేలా చూడాలని అధికారులకు ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ. లింగారావు, నాయకులు భూపాల్ రెడ్డి, తుంగతిరుపతి, రామకృష్ణ, కట్టబుచ్చన్న గౌడ్, నర్సింగ్ రావు, సాయిబాబా, ప్రేమ్‌కుమార్, భాను, గణేష్, బిల్డర్ సాయి, అనిల్ తధితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ట్రైబల్ యూత్ ఎక్సేంజ్ ప్రోగ్రామ్ ప్రారంభం : ఏ.ఆర్.విజయరావు




సమావేశంలో మాట్లాడుతున్న డైరెక్టర్ విజయ రావు

**సైదాబాద్, డిసెంబరు 20 ప్రభాతవార్త:** ఈ నెల 21వ తేదీ నుంచి 27వ తేదీ వరకు ట్రైబల్ యూత్ ఎక్సేంజ్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నట్లు నెహ్రూ యువ కేంద్ర ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల డైరెక్టర్ ఏ.ఆర్.విజయ రావు తెలిపారు. సైదాబాద్‌లోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాజేంద్రనగర్‌లోని కో ఆపరేటీవ్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్‌లో 21వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ట్రైబల్ యూత్ ఎక్సేంజ్ ప్రోగ్రామ్‌ను మంత్రి డి.అనసూయ (సీతక్క) ప్రారంభించనున్నట్లు తెలిపారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సహకారంతో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడాశాఖకు చెందిన తెలంగాణా నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో దాదాపు 220 మంది పాల్గొంటారని ఆమె తెలిపారు.

## వరద ముంపుకు గురికాకుండా పటిష్ట చర్యలు : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్,డిసెంబర్ 20 ప్రభాతవార్త:** ఎల్‌బినగర్ నియోజకవర్గంలో వరద నీటి కారణంగా కాలనీలు ముంపునకు గురికాకుండా అవసరమైన పటిష్ట చర్యలు చేపడుతున్నామని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. సరూర్‌నగర్ చెరువుమీద జరుగుతున్న బండ్ పనులను బుధవారం ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని సరూర్‌నగర్ ప్రాంతంలో ముంపును తగ్గించేదుకు అనేక రకాల పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రియదర్శిని పార్క్, మసీదువద్ద వర్షాకాలంలో నీటిమట్టాన్ని నియంత్రించేందుకోసం మూడు గేట్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. భారీ వర్షాలతో చెరువులో నీరు బయటకు వచ్చి కాలనీలు ముంచెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలుగా టన్నెలింగ్ వ్యవస్థ ఏర్పాటు చేశామన్నారు. ఈ టన్నెలింగ్ ఏర్పాటు పనులు దాదాపు మూడు, నాలుగు నెలలుగా నత్తనడకన సాగుతున్నాయన్నారు. అనుకున్న దానికంటే ఎక్కువ ఖర్చు అవుతుందని కాంట్రాక్టర్ పేర్కొన్నారని, అయినసరే వారికి అదనంగా చెల్లించడానికి ముందుకు వెళుతున్నామన్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పనుల్లో వేగం పెంచి ఎట్టకేలకు పనులు పూర్తి చేస్తామన్నారు. చెరువు నీటిమట్టం నియంత్రణే మా లక్ష్యమని అన్నారు. ఇప్పటికే రెండు మార్గాల ద్వారా నీరు బయటకు విడుదల చేస్తున్నామని, ఇప్పుడు నిర్మించిన మూడో టన్నెల్ ద్వారా చెరువులో ఉన్న నీరు త్వరగా బయటకు పోవడానికి వీలుంటుందన్నారు. చెరువులో నీరు ఓవర్ ఫ్లో కాకుండా క్రింద ఉన్న కాలనీలు ముంపు నుంచి రక్షించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్‌కుమార్, విక్కీ, ప్రదీప్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి బిఆర్ఎస్ నేతల చేయూత



రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ఆర్థిక సహాయం అందజేస్తున్న బిఆర్‌ఎస్ నేతలు పిల్లి నాగరాజు, నాగరాజు, రాజవర్ధన్‌గుప్త తదితరులు

**ఉప్పల్, డిసెంబరు 20 ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ఉప్పల్ బిఆర్‌ఎస్ నేతలు చేయూత అందించారు. ఈ మేరకు బుధవారం ఉప్పల్ డివిజన్ బిఆర్‌ఎస్ నేతలు పిల్లి నాగరాజు, అల్వాల నాగరాజు, మంచికంటి రాజవర్ధన్‌గుప్త ఆధ్వర్యంలో ఉప్పల్ స్వరూప్‌నగర్‌లో నివసించే గిరిజా శ్రీనివాస్, శ్రావణి శ్రీనివాస్‌లకు ప్రమాదం జరిగి ఇంట్లో చికిత్స పొందుతున్నారు. దీనిపై సమాచారం తెలుసుకున్న ఉప్పల్ బిఆర్‌ఎస్ నేత అల్వాల రాజు చెప్పడంతో పలువురు నేతలు స్పందించి ఆర్థిక సహాయంతోపాటు, బియ్యం,ఇతర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రమాదంలో గాయపడిన శ్రీనివాస్ కుటుంబానికి తమవంతు చేయూత అందించినట్లు తెలిపారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో బిఆర్‌ఎస్ పార్టీ ముందుంటుందన్నారు. ప్రజలకు తమ వంతు సహాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నేతలు మంద కృష్ణ, రాజు లింగాయత్, బర్ల కృష్ణ, కొంద్రు శ్రీనివాస్, బట్కిరి సంజీవ, మహేష్, కాయల చందు, ఈగ వేణు, జనార్దన్, మంగ హరికృష్ణ, ఈగ వేణు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి : పోల్కం శ్రీనివాస్



మంత్రి శ్రీధర్‌బాబును సన్మానిస్తున్న పోల్కం శ్రీనివాస్

**మలక్‌పేట, డిసెంబర్ 20 ప్రభాతవార్త:** కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర కాంగ్రెస్ ఒబిసి సెల్ సీనియర్ జనరల్ సెక్రటరీ పోల్కం శ్రీనివాస్ పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన శ్రీధర్‌బాబుకు ఆయన పుష్పగుచ్చాలను అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల అభ్యున్నతికోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆదిమూల శంకర్, పోల్కం వినయ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి : అబ్రార్



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న అబ్రార్ తదితరులు

**మలక్‌పేట, డిసెంబర్ 20 ప్రభాతవార్త:** ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని అజంపుర డివిజన్ ఎంఐఎం నాయకుడు అబ్రార్ పేర్కొన్నార. అజంపుర డివిజన్‌లోని మూసానగర్‌లో కొనసాగుతున్న స్టాం వాటర్ డ్రెయిన్ స్లాబ్, వాటర్ లైన్ అభివృద్ధి పనులను సంబంధిత అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని అధికారులకు సూచించారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. నిత్యం డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో పర్యటించి స్థానిక ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఇ మల్లికార్జున్, వర్క్ ఇన్‌స్పెక్టర్ అహ్మద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.